17వ వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
అనంతపురం | శ్రీ సత్యసాయి
బుధవారం | 01 మే 2024 | పేజీలు 12

# టిడిపితోనే మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యం

**- జగన్ డ్రామాలను ప్రజలు నమ్మరు - ఎన్నికల ప్రచారంలో భాగంగా రోడ్ షోలో అమిలినేని**

శెట్టూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా చిన్నంపల్లి, బొచ్చుపల్లి, లింగదీర్లపల్లి, కైరేవు, చెర్లోపల్లి, మాలేపల్లి, లక్ష్మణ్ పల్లి, ఎర్రబోరేపల్లి, కంబాలపల్లి గ్రామాలలో మంగళవారం రోడ్ షో నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి వచ్చిన కళ్యాణదుర్గం తెలుగుదేశం, జనసేన, బీజేపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ పార్టీ సీనియర్ నాయకులు, మహిళలు, గ్రామస్థులు పూలవర్షం కురిపించి గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిడిపి కూటమి అభ్యర్థి సురేంద్రబాబు మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు గెలిచిన వెంటనే సాగునీరు తాగునీరు కచ్చితంగా అందిస్తామని సురేంద్రబాబు



మిగతా 4లో

## పార్థుడి అనుచరులపై

# సవిత శీతకన్ను!!



- ఎన్నికల ప్రచారంలోనూ నిజ కార్యకర్తలకు దూరంగా ..
- ఓన్లీ సూపర్ సిక్స్ గెలిపిస్తుందంటూ దిగువ శ్రేణి నాయకుల వద్ద ధీమా
- భారీగా ఉషా గూటికి చేరుతున్న అసమ్మతి వర్గాలు..
- ఇది పెనుకొండలో తెదేపా ఎమ్మెల్యే అభ్యర్థి సవిత తీరుతెన్నులు ..

**పెనుకొండ, మేజర్ న్యూస్:** ఆమె జీవితం తెరచిన ఓ నేర చరిత్ర పుస్తకం. ఏపీలోనే ఏ మహిళ ఎమ్మెల్యే అభ్యర్థులపై లేనన్ని కేసులు ఆమెపై ఉన్నాయి. ముక్కుసూటిగా చెప్పాలంటే ఆమె ఒక రౌడీలకే కేడి లేడీ రౌడీ. భూకబ్జాలు, దౌర్జన్యాలు, అక్రమాలు, అవినీతి సైతం ఆ ప్రాంతంలో ఆమెను చూసే పుట్టాయని ఆ ప్రాంతంలో పలువురు బాహటంగా చెబుతుంటారు. అంతటి ఘనపాటి అయినా ఆమెకు పెనుకొండలో ఉమ్మడి తెదేపా పార్టీకి అభ్యర్థులు ఎవరూ లేరా అన్నట్లుగా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి పెద్దపేట వేసింది తెదేపా పార్టీ. సరే అవకాశం వచ్చింది ఆమెలో ఇసుమంతేనా మార్పు వచ్చిందా అంటే తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ల అన్నట్లుగా మళ్లీ పెనుగొండంతా లేడీ దర్బార్ ప్రదర్శిస్తోందని తెలిసింది. అది కూడా తాను ఎమ్మెల్యేగా గెలిచిపోయానని, మంత్రి పదవి కూడా వచ్చే అవకాశం ఉందని అదే పార్టీ కార్యకర్తలు నాయకుల వద్ద కూడా ఆమె బీరాలు పలకడం ఒకింత పలువురు ఉమ్మడి తెలుగుదేశం నాయకులు కార్యకర్తలకు మింగుడు పడడం లేదని తెలిసింది. అంతే కాదు సుమీ గడప గడప ప్రచారంలోనూ ఆమె వైఫల్యాలు స్పష్టంగా బహిర్గతం అవుతున్నాయి. పార్టీ ఆదేశాలతో ఆమెనే నమ్ముకున్న కార్యకర్తలకు, నాయకులకు దశ దిశ చూపకుండానే అంటి ముట్టనట్లుగా ఎన్నికల ప్రచారం చేస్తూ ఉండడం ఆ పార్టీ శ్రేణులను ఆందోళనలోకి పడేస్తోందని తెలిసింది.

**పార్థుడి అనుచరులపై సవిత సీత కన్ను !**

పెనుకొండ నియోజకవర్గం లో కురుబ సామాజిక వర్గానికి చెందిన పార్థసారథికి ప్రత్యేకమైన ఓటు బ్యాంకు ఉంది. ఆయన పలు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఇక్కడ పనిచేశారు. అంతటి రాజకీయ చరిత్ర కలిగిన ఆయనకు సంబంధించిన అనుచరులను, పార్టీ నిజ కార్యకర్తలను పక్కన పెట్టి సవిత ఏకపక్షంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూ ఉండడం పలు విమర్శలకు తావిస్తోంది. టిడిపిలో ఉన్న వర్గాలను కలుపుకుపోవడం లేదన్న చర్చా కూడా సాగుతుంది. ముఖ్యంగా ఎంపీ అభ్యర్థి పార్థసారథి వర్గీయులపై

మిగతా 2లో

## వైసీపీలో ఉంటే నాయకులకు

# దక్కేది బూడిదే!!



- ఇప్పటికే చాలా మంది అది గ్రహించారు
- వైసీపీలో ఉండి ఏం సాధించారో ఆలోచించుకోవాలి
- మాజీమంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ సూచన
- వైసీపీ నుంచి టీడీపీలోకి కొనసాగుతున్న వలసలు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** వైసీపీలో ఉంటే నాయకులకు దక్కేది బూడిదేనని మాజీ మంత్రి పరిటాల సునీత, ధర్మవరం ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇప్పటికే ఈ విషయాన్ని చాలా మంది గ్రహించి.. తెలుగుదేశం పార్టీలోకి వచ్చారని వారు అన్నారు. నియోజకవర్గంలో వైసీపీ నుంచి టీడీపీలోకి వలసలు కొనసాగుతూనే ఉన్నాయి. మంగళవారం అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో పరిటాల సునీత సమక్షం ఆత్మకూరు మండలం, తలుపూరు గ్రామానికి చెందిన 10కుటుంబాలు పార్టీలో చేరాయి. పరిటాల శ్రీరామ్ సమక్షంలో కనగానపల్లి మండలం బద్దలాపురం, చెన్నేకొత్తపల్లి మండలం, ప్రసన్నయపేట, ఆమిదాలకుంట, కొండకిందపల్లి గ్రామాలకు చెందిన 15 కుటుంబాలు

మిగతా 2లో

# మేము మారం!!

- ఆసుపత్రి ఇబ్బందులు మాకు పట్టవు ..
- రోగుల అవస్థలు మాకేం సంబంధం..
- ఉన్నతాధికారులు ఏసీల్లో.. సిబ్బంది నిర్లక్ష్యం..

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నిర్లక్ష్యం తాండవిస్తోంది. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని ఇబ్బందులపై "సూర్య" మంగళవారం ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. "ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో నో పార్కింగ్" అనే శీర్షికన కథనాన్ని ప్రచురించినప్పటికీ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఉన్న అధికారులకు ఏమాత్రం చలనం రాలేదు. మంగళవారం కూడా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అదే నిర్లక్ష్యపు వ్యవహారం దర్శనమిచ్చింది. రోగులు ఆసుపత్రి ప్రాంగణంలోకి వెళ్లాలంటేనే తీవ్ర అవస్థలు పడుతున్న పరిస్థితి కళ్ళకు కట్టినట్లు కనిపిస్తోంది. ఎక్కడ చూసినా వాహనాలను నిలుపుకుంటూ వెళుతుండడంతో ప్రజలు రోగులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. పార్కింగ్



లేకపోవడం, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ఆసుపత్రికి వచ్చే వారికి ఇబ్బందులు రోజురోజుకు పెరిగిపోతున్నాయి. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ప్రధాన ఓపి లోకి వెళ్లాలంటే అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది.

### కేవలం టెండర్లతోనే సరిపెడుతున్నారు..

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని సైకిల్స్ స్టాండ్ నిర్వహణకు సంబంధించి కేవలం టెండర్లతోనే అధికార యంత్రాంగం సరిపెడుతున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం సైకిల్ స్టాండ్ నిర్వహణకు సంబంధించి షెడ్డును ఏర్పాటు చేసి ఇతర సౌకర్యాలను కూడా కల్పించాల్సి ఉంది. అయితే కేవలం టెండర్లను పిలవడం వాటిలో ఆసుపత్రి ప్రాంగణంలో సరైన స్థలాన్ని చూపకపోవడం షెడ్డును వేయించకపోవడం వంటి అనేక సమస్యలు తాండవిస్తున్నాయి. దీంతో టెండర్ల ప్రక్రియ సాగినప్పటికీ కేవలం అది నామమాత్రంగానే సాగుతోంది. ప్రభుత్వ నిబంధనల మేరకు సౌకర్యాలు లేకుండా కేవలం స్థలాన్ని మాత్రమే చూపుతామని అధికారం యంత్రాంగం చేతులు దులుపుకుంటోంది. దీంతో టెండర్ దారులెవ్వరు ముందుకు రాకపోవడంతో అది అర్ధాంతరంగానే ముగిసిపోతుంది. అధికారులు కూడా దీనిపై పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుండడంతో రోజురోజుకీ పరిస్థితి దిగజారి పోతోంది. అధికారులు పట్టించుకోవడం లేదంటూ ఆసుపత్రికి వచ్చే వర్గాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి.

### గతంలో నిర్వాహకుడు బకాయిలు

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో గతంలో నిర్వహించిన సైకిల్ స్టాండ్ నిర్వాహకుడు బకాయిలు ఉన్నాడని అతను బకాయిలు

మిగతా 2లో

## మద్యపాన నిషేధమన్నారు..

# మాట మరిచారు..

- వైయస్ జగన్ ఓట్లు అడిగే హక్కును కోల్పోయారు
- ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి

ఉరవకొండ, మేజర్ న్యూస్ : రాష్ట్రంలో మద్యపానాన్ని సంపూర్ణంగా నిషేధించాకే 2024 ఎన్నికల్లో ఓట్లు అడుగుతానని బీరాలు పలికిన వైఎస్ జగన్ తానే నకిలీ మద్యం అమ్మకాలను కొనసాగిస్తూ, రాష్ట్రాన్ని లిక్కర్ మాఫియాగా మార్చేశారని ఇండియా కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఎమ్మెల్యే అభ్యర్థి వై. మధుసూదన్ రెడ్డి ఇండియా కూటమి శ్రేణులతో కలిసి పట్టణంలోని ఇందిరానగర్, అంబేద్కర్ నగర్ కాలనీల్లో ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత కాలనీలోని ఆంజనేయ స్వామి ఆలయాన్ని సందర్శించిన వై. మధుసూదన్ రెడ్డి పేరుమీద అర్చకులు ప్రత్యేక పూజలు ఆచరించి ఆయనకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ప్రతి ఇంటిని సందర్శించి కాంగ్రెస్

మిగతా 2లో



## దగ్గుపాటిని గెలిపించాలని జనసేన జయరామిరెడ్డి ప్రచారం..

అనంతపురం విద్య మేజర్ న్యూస్ : జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థి దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ ని గెలిపించాలని జనసేన జిల్లా ఉపాధ్యక్షులు జయరాం రెడ్డి విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా నగరంలోని ప్రకాష్ రోడ్, మల్లీశ్వరి రోడ్, కోర్టు రోడ్డు, గుల్జర్ పెట్ లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలు సిద్ధాంతాలను వివరిస్తూ.. టిడిపి సూపర్ సిక్స్ పథకాలను ప్రచారం చేస్తూ జయరాం రెడ్డి సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలతో మమేకమయ్యారు. కార్యక్రమంలో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నగర శివారులోని న్యాయవాది ఇంటిలో చోరీ

**– ఐదున్నర తులాల బంగారు ఎత్తుకెళ్లిన దుండగులు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని కళ్యాణదుర్గం బైపాస్ పరిధిలో ఉన్న భాగ్యనగర్ రెండవ క్రాస్ లో న్యాయవాది జే ఎల్ నరసింహులు ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. వారి బంధువుల ఇంటిలో శుభకార్యానికి నాలుగు రోజుల క్రితం వెల్లగా గుర్తు తెలియని దుండగులు ఇంటిలోని తాలాన్ని చాకచక్యంగా తెరిచి దొంగతనానికి పాల్పడ్డారు. ఇంట్లో ఉన్న సామాన్లను చెల్లాచెదురుగా చేసి ఇంటిలోని 5.5 తులాల బంగారు ను ఎత్తుకెళ్లినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు. ఈ సంఘటనకు సంబంధించి రూరల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు.



## యువకుడు ఆత్మహత్య

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని సోమనాథ్ నగర్ కు చెందిన రమేష్ (30) అనే యువకుడు మంగళవారం ఉదయం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలిపారు. తన ఇంటిలో ఫ్యాన్ కు ఉరేసుకోగా గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలిం చారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సంఘటనకు సంబంధించి త్రీటౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ఆటో అదుపుతప్పి బోల్తా.. ఇద్దరికీ గాయాలు



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఆత్మకూరు మండలంలోని పాపం పల్లి వద్ద ఆటో అదుపుతప్పి బోల్తా పడి ఇద్దరికీ తీవ్ర గాయా లైన సంఘటన మంగళవారం ఉదయం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో కళ్యాణ దుర్గం మండలం కడదరకుంట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ రాజు తో పాటు ప్రయాణికుడు గణేష్ కు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని అనంతపు రం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ఆటో కడదరకుంట నుంచి ఆత్మకూరుకు వస్తుండగా ఒక్కసారిగా రివర్స్ గేర్ వేయడంతో ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో వారిద్దరికీ గాయాలవ్వడంతో అనంతపురం ఆసుపత్రి కి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అనంతపురం నగరంలో గడ్డివామి దగ్ధం



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని గుత్తి రోడ్డు జాతీయ రహదారిపై ట్రాక్టర్లు గడ్డి వాము తరలిస్తుండగా విద్యుత్ వైర్లు తగిలి మంటలు అంటుకున్నాయి. మంగళవారం మధ్యాహ్నం ఒక్కసారిగా మంటలు చెలరేగ డంతో స్థానికులు గమనించి విషయాన్ని వారికి తెలియజేశారు. దీంతో హుటాహుటిన స్థానికులు ట్రాక్టర్ యజమానులు మంటలను ఆర్పారు. అయితే ఈ సంఘటనలో ఎలాంటి ప్రాణా నష్టం జరగలేదని తెలిపారు. నిప్పుకు ఆహుతైన గడ్డిని అక్కడే వదిలి వెళ్లిపోవడంతో ప్రయాణికులు తీవ్ర వ్యవస్థలు పడ్డారు.

## మేము మారం!!

**మొదటి పేజీ తరువాయి**

చెల్లించలేదని అధికారులు చెబుతున్నారు. వాటికి సంబంధించి గత రెండేళ్ల నుంచి ఇదే వ్యవహారం కొనసాగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. నూతన టెండర్లు పిలిపించిన వాటికి సంబంధించి పూర్తిస్థాయి వ్యవహారం లేకపోవడంతో అవి అర్ధాంతరంగా మారిపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు పూర్తిగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో పార్కింగ్కు ఏర్పాట్లు చేయాలని పలువురు కోరుతున్నారు.

# వైసీపీలో ఉంటే నాయకులకు దక్కేది బూడిదే..

**మొదటి పేజీ తరువాయి**



పార్టీలో చేరాయి. అలాగే పరిటాల సిద్దార్థ సమక్షంలో కామారుపల్లి గ్రామానికి చెందిన కొంతమంది నాయకులు వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు. వీరందరికీ కండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా పరిటాల సునీత, శ్రీరామ్ మాట్లాడుతూ వైసీపీ నాయకులు ఐదేళ్లుగా చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని.. ఇప్పుడిప్పుడే వారు వాస్తవాలు గ్రహించి తెలుగుదేశం పార్టీలోకి వస్తున్నారన్నారు. ప్రస్తుతం వైసీపీలో కొనసాగుతున్న వారికి ఏం న్యాయం జరిగిందో ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. తెలుగుదేశం పార్టీలో కష్టపడే ప్రతి కార్యకర్తకు, నాయకుడికి గుర్తింపు ఉంటుందన్నారు. కానీ రాప్తాడులో మాత్రం ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి సోదరుల వలన వైసీపీ నాయకులు కూడా ఇబ్బందులు ఎదుర్కొన్న పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా వారు వాస్తవాలు గ్రహించాలని సూచించారు.

# పార్థుడి అనుచరులపై సవిత శీతకన్ను!!

**మొదటి పేజీ తరువాయి**

సవిత చిన్న చూపు చూస్తూ మరోపక్క పార్థసారథి వ్యతిరేక వర్గీయులను ఎమ్మెల్యే అభ్యర్థి సవిత ప్రోత్సహిస్తున్నట్లు పార్థుని సైన్యం లబోదిబోమంటున్నారు. అలాగే ఎన్నికల ప్రచారం కార్యక్రమాల్లో పార్థుని సైన్యాన్ని. పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి అయితే ఈ ప్రాంతంలో బలమైన నాయకుడుగా గుర్తింపు పొందిన పార్థసారథి ప్రతి గ్రామాల్లోని బలమైన నాయకత్వం ఉంది దీంతో పార్థసారథికి సంబంధించిన వారందరు నాకే ఓట్లు వేస్తారు అనే భ్రమలో ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది పార్థునికి ఉన్న బలంతో రాబోయే ఎన్నికల్లో సునాయాసంగా విజయం సాధిస్తాను అనే ధీమాతో సవితమ్మ ఉన్నట్లు ఆ పార్టీలో ఉన్న నాయకులు కార్యకర్తలు గుసాగుసలాడుతున్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ ఈ ఎన్నికల్లో విజయం సాధించాలంటే పార్థసారథి సైన్యం మనస్సు పూర్తిగా సవితమ్మకు ఎన్నికల్లో ప్రచారంలో చురుగ్గా పని చేయాల్సి ఉంటుంది పార్థసారథి ఆదేశాలు మేరకు సవితమ్మ విజయం కోసం పార్థుని సైన్యం సిద్ధంగా ఉన్న వారిని సవితమ్మ వర్గీయులు పెద్దగా పట్టించుకోవడం లేదన్న విమర్శలు వచ్చిపడుతున్నాయి ఉదాహరణకు ఇటీవల సవితమ్మ నామినేషన్ దాఖలు సందర్భంగా వాహనాలు కేటాయింపులో పార్థసారథి వర్గీయులపై శీత కన్ను పెట్టి వారికి తక్కువ వాహనాలు సమకూర్చి పార్థుని సైన్యాన్ని పెద్దగా పట్టించుకోవడం లేదన్న వాదనలు టిడిపి శ్రేణులు వ్యక్తం చేస్తున్నారు మరోపక్క సవితమ్మ ఒక్క సామాజిక వర్గీయులకు పెద్దపీట వేస్తూ మిగిలిన సామాజిక వర్గాల వారిని పెద్దగా పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి ఇప్పుడే ఇలా ఓ సామాజిక వర్గానికి పెద్దపీట వేసి వారిని అందలం ఎక్కితే భవిష్యత్ లో మా పరిస్థితి ఏమిటి అని సందేహాన్ని పార్థసారథి వర్గీయులతో పాటు మిగిలిన సామాజిక వర్గీయులు ఆందోళన చెందుతున్నారు తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్న లేకున్నా ఈ ఐదేళ్లు పాటు అనేక ఆటుపోట్లు ఎదుర్కొని అనేక ఇబ్బందులు పడుతు పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్న సీనియర్లు కాదని నిన్నకాక మొన్న వచ్చిన వారికి పెద్దపీట వేసి సామాజిక వర్గాల పేరుతో వారికి పెద్దపీట వేయడం పట్ల పలువురు సీనియర్లుకు మింగుడుపడ్డంలేదు ఇప్పటి కైనా ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ అటు పార్థసారథి వర్గీయులతో కలుపుకొని ఎన్నికల ప్రచారం సాగిస్తే రాబోయే ఎన్నికల్లో విజయం తమదే అంటున్నారు తెలుగుదేశం పార్టీ పార్థని సైన్యం అలా కాకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుని పూర్వం నుండి కష్టపడిన వారిని కాదని ఓ సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తే నష్టపోయేది తెలుగుదేశం పార్టీనే అంటూ హెచ్చరిస్తున్నారు ఆ పార్టీ శ్రేణులు.

# మద్యపాన నిషేధమన్నారు.. మాట మరిచారు..

**మొదటి పేజీ తరువాయి**

పార్టీని ఆదరించాలని, హస్తం గుర్తుకు తమ ఓటును వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మద్యపానాన్ని సంపూర్ణంగా నిషేధిస్తానని మాట ఇచ్చిన జగన్ వైకాపా ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను ఓట్లు అడగడానికి తమరి దగ్గరకు పంపుతున్నారని, వారిని గట్టిగా నిలదీయాలని తెలిపారు. నకిలీ మద్యం తాగి ఎంతో మంది యువత మృతి చెందారని, మాట నిలబెట్టుకోలేని వైకాపా ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా వై మధుసూదన్ రెడ్డికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే రాష్ట్రానికి ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు సాధ్యమని ఓటర్లకు వివరించారు. రైతులకు రూ 2 లక్షల దాకా రుణమాఫీ చేస్తామన్నారు. మహాలక్ష్మి పథకం కింద ఇంటిలో ఒక మహిళకు ఏడాదికి రూ లక్ష ప్రకారం అమలు చేస్తామన్నారు. రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్న విషయాన్ని ప్రజలు గమనించాలని తెలిపారు. ఇండియా కూటమిని బలపరిచి, హస్తం గుర్తుకే తమ ఓటు వేయాలని ఓటర్లను వై. మధుసూదన్ రెడ్డి కోరారు. కాంగ్రెస్ పార్టీ యువ నేత, ఎమ్మెల్యే అభ్యర్థి తనయుడు అవినాష్ రెడ్డి ఉరవకొండ మండల పరిధిలోని రాచర్ల, రాచర్ల తండా గ్రామాల్లో ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గ్రామాల్లో యువ నేత అవినాష్ రెడ్డి కి ఓటర్లు నీరాజనం పలుకుతున్నారు. ఆయన ప్రతి ఇంటిని సందర్శించి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే కాంగ్రెస్ గ్యారంటీలను ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. ఇండియా కూటమి అభ్యర్థి వై మధుసూదన్ రెడ్డి హస్తం గుర్తుకు తమ అమూల్యమైన ఓటు వేయాలని, ఆయనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని యువనేత ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సోనియా శీన, అబ్బాస్, సుధాకర్, శ్రీనివాసులు, సిపిఎం నాయకులు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్రంలో భారీగా నగదు రూ. 1,99,97,500/- పట్టివేత

**–కదిరి తెదేపా అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేరున ఉన్న వాహనంలో తరలిస్తుండగా పట్టుకున్న టూటౌన్ పోలీసులు**

**– కేసు నమోదు...సీజ్ చేసిన నగదును అనంతపురం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అప్పగింత**

**– నగదు పట్టుకున్న విషయాలపై మీడియాకు వివరాలు వెల్లడించిన అనంతపురం డీఎస్పీ జి.వీరరాఘవరెడ్డి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలోని విద్యుత్ నగర్ సర్కిల్ లో మంగళవారం ఉదయం టూటౌన్ సి.ఐ క్రాంతికుమార్, ఎస్సై రుష్యేంద్ర బాబు , ఫ్లయింగ్ స్క్వాడ్ టీం ఇంఛార్జి భీమలింగేశ్వర్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. అటు వైపుగా వచ్చిన ఫార్చునర్ వాహనాన్ని వాహనాల తనిఖీ పోలీసులు ఆపి క్షుణ్ణంగా చెక్ చేశారు. అందులో రెండు బ్యాగులలో అక్రమంగా తరలిస్తున్న రూ. 1,99,97,500/- నగదును పోలీసులు సీజ్ చేశారు. ఫార్చునర్ వాహనం రికార్డులను పరిశీలించగా...సదరు వాహనం కదిరి తెదేపా అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ పేరున ఉన్నట్లు తేలింది.డ్రైవర్ వెల్లడించిన అంశాలను ఆధారంగా చేసుకుని పోలీసులు లోతుగా విచారణ చేస్తున్నారు. సీజ్ చేసిన నగదు రూ. 1,99,97,250/- నగదును తదుపరి చర్యల నిమిత్తం అనంతపురం



ఎన్నికల రిటర్నింగ్ అధికారికి టూటౌన్ పోలీసులు అప్పగించారు.

## టీడీపీలోకి 9 కుటుంబాలు చేరిక



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మున్సిపాలిటీ దొడగట్టకు చెందిన మాజీ సర్పంచ్ లక్ష్మన్న, మాజీ డీలర్ ఎర్రస్వామి తో పాటు 9 వైసీపీ కుటుంబాలు కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు మద్దతుగా అమిలినేని సురేంద్ర బాబు తనయుడు అమిలినేని యశ్వంత్ చౌదరి సమక్షంలో పసుపు కండువాలు కప్పుకుని తెలుగుదేశం పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పార్టీలోకి చేరిన వారిని సాధరంగా అమిలినేని యశ్వంత్ ఆహ్వానించారు.

## వడదెబ్బ ప్రాణాంతకం.. జాగ్రత్తలు పాటించండి



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** వడదెబ్బ ప్రాణాంతకమని, క్షేత్రస్థాయిలో పనిచేసే ఉపాధి కూలీలు ఉదయం పది గంటల లోపు తమ పనులు ముగించు కోవాలని హెల్త్ సూపర్వైజర్ శేఖర్ తెలిపారు. మంగళవారం వైద్యాధి కారి డాక్టర్ వెంకటేష్ నాయక్ ఆదేశాల మేరకు రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని రాయంపల్లి వ్యవసాయ క్షేత్రంలో వైద్య ఆరోగ్య సిబ్బంది ఉపాధి కూలీలకు వడదెబ్బ పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల మధ్య ఎండలో తిరగరాదని సూచించారు. అలా తిరిగితే వడదెబ్బ సోకే ప్రమాదం ఉందని గుర్తు చేశారు. ఉపాధి కూలీలకు ఓఆర్ఎస్ పాకెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సలీమా బేగం, సీవో భగవాన్దాస్, ఆశా కార్యకర్తలు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులతో గుమ్మనూరు ఈశ్వర్ సమావేశం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** చంద్రబాబుని అధికారంలోకి తెచ్చుకుంటే రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు ఎంతో మేలు జరుగుతుందని గుమ్మనూరు ఈశ్వర్ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఏబి ఫంక్షన్ హాల్లో గుంతకల్లు ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు యువనేత గుమ్మనూరు ఈశ్వర్ రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు ఓబులేష్, సర్పంచ్ శ్రీరాములు అధ్యక్షత వహించారు. ఈ సభను ఉద్దేశించి ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబుని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులకు మేలు జరుగుతుందని అన్నారు. అధిక రిజిస్ట్రేషన్ చార్జీలు ఉండవని, రియల్ ఎస్టేట్ వ్యాపారస్తుల పరిస్థితులు చంద్రబాబుకి పూర్తిగా తెలుసని అన్నారు ఈ కార్యక్రమంలో రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు, బిజెపి, టీడీపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేదల అభ్యున్నతి చంద్రబాబుతోనే సాధ్యం



**గుత్తి, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల పేదల అభ్యున్నతి చంద్రబాబు తోనే సాధ్యం మని అలురూ మార్కెట్ యార్డు చైర్మెన్ గుమ్మనూరు నారాయణ అన్నారు. గుంతకల్లు నియోజకవర్గం కూటమి టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాం తరుపున గుమ్మనూరు నారాయణ మండలంలోని నేమాతబాద్ అనాగానదొడ్డి గ్రామంలో టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రచారం చేశారు. గ్రామంలోకి విచ్చేసిన నారాయణకు టిడిపి శ్రేణులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో ని ఇంటింటికి పాయి చంద్రబాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. సైకిల్ గుర్తుకు ఓటు వేయాలని అయన ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బర్ధివలి, టీడీపీ నాయకులు తిమ్మప్ప, నారాయణ స్వామి, యంకే చౌదరి, ప్రతాప్, గోవిందు, గోవర్ధన్ గౌడ్, సర్పంచ్ భరత్, యంఆర్ పియస్ సునీత, సుధీర్ గౌడ్ తోపాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సైకిల్ గుర్తుకు
# ఓటు వేయండి

**– చంద్రబాబును సీఎంగా, గుమ్మనూరు జయరాంను ఎమ్మెల్యేగా గెలిపించండి – గుమ్మనూరు శ్రీనివాసులు**



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం టిడిపి, బిజెపి, జనసేన(ఎన్డిఏ) ఉమ్మడి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన సోదరుడు గుమ్మనూరు శ్రీనివాసులు గుంతకల్లు మండల పరిధిలోని నక్కనదొడ్డి గ్రామంలో డోర్ టు డోర్ తిరిగి ఎన్నికల ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గుమ్మనూరు శ్రీనివాసులు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చినప్పుడు నుంచి పేద ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురయ్యారని, నిరుద్యోగ యువత ఉద్యోగాలు లేక పక్క రాష్ట్రాలకు తరలిపోవడం మనం చూసామని మళ్లీ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి వస్తే ఈ రాష్ట్రాన్ని అమ్మేస్తాడని కాబట్టి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రి చేసి ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాంను గెలిపించాలని నక్కనదొడ్డి ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నక్కనదొడ్డి గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసేన, బిజెపి నాయకులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్, రామయ్య, రామాంజనేయులు, సర్పంచ్ వరలక్ష్మి, చాయపురం చంద్ర, ప్రకాష్ రెడ్డి, బండారి శివ, వాల్మీకి సతీష్, బొట్టుకుళ్లాయప్ప, నెలకొండ వీరంజి, నెలకొండ శేఖర్, మరియు టీడీపీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## టిడిపి నుంచి వైయస్సార్సీపిలో చేరిన 100 కుటుంబాలు



**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణం నందు మంగళవారం స్థానిక 25వ వార్డుకు చెందిన మున్సిపల్ కోఆప్షన్ నెంబర్ ఫ్లయింగ్ మాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 25వ వార్డుకి చెందిన బోయ బెంకాయల తిమ్మప్ప, మధు, యూత్ ఆధ్వర్యంలో 25వార్డుకు సంబంధించిన ఎన్నో సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి, కంచుకోటలో ఉన్న కుటుంబాలు దాదాపు 100 కుటుంబాలు ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి, వైఎస్ఆర్సిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా బోయ తిమ్మప్ప మాట్లాడుతూ2019 నుంచి, రాష్ట్రంలో నియోజకవర్గము పూర్తిగా మారిపోయింది, దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా, సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకు అందించిన, ఒకే ఒక్క ముఖ్యమంత్రి ఎవరంటే వైయస్ జగన్మోహన్ రెడ్డి అని గుండెలు బద్దలు కొట్టుకునేలా చెప్పొచ్చు అన్నారు. అలాగే నియోజకవర్గంలో ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి, వారి కుటుంబం పార్టీలకు అతీతంగా, కుల మత భేదాలు లేకుండా సాయం అడిగిన ప్రతి ఒక్కరికి సాయం చేసుకుంటూ వెళుతున్నారు, రాష్ట్రంలో మరల జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపడతారని, ఇప్పటినుంచి వెంకట్రామిరెడ్డి గెలుపుకై నిరంతరం కష్టపడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిమ్మప్ప మరియు మధు యూత్ సభ్యులు, వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు, సి దేవేంద్రప్ప, దాసరి ధనుంజయ, మోహన్, భరత్, శర్మాస్ బీ, రత్న, తదితర నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

### టిడిపి అభ్యర్థి
## కాలవ శ్రీనివాసులును గెలిపిద్దాం

**– జిల్లా అధ్యక్షులు హరి గోపాల్ మాదిగ**

**డి హీరేహాళ్, మేజర్ న్యూస్ :** రాయదుర్గం తెలుగుదేశం కూటమి అభ్యర్థి కాలవ శ్రీనివాసులును గెలిపించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు హరి గోపాల్ మాదిగ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని పులకుర్తి, మల్లికేతి, చెర్లోపల్లి, సోమలాపురం, కాజులూరు, దొడగట్ట, మురిడి, హనుమాపురం గ్రామాలలో ఎమ్మార్పీఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఓబులాపురం వైస్ సర్పంచ్ వెంకటేశులు, జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు హరిగోపాల్ మాదిగ మాట్లాడుతూ సామాజిక ఉద్యమ నేత మాదిగ ఆదేశాల మేరకు జిల్లాలో కూటమి అభ్యర్థులను గెలిపించడానికి ఎమ్మార్పీఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేపట్టామన్నారు. జగన్ అంతం మాదిగల పంతమని, రాష్ట్రంలో మాదిగలను వాడుకున్న రాష్ట్ర ప్రభుత్వం మాదిగల అభ్యున్నతికి పోట్లు పొడిచిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి కే దక్కిందన్నారు. రాష్ట్రంలో అమాయకులైన మాదిగలన అడ్డం పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం అమాయకులపై ఎస్సీ ఎస్టీ కేసులు పెట్టించడమే కాకుండా, మాదిగల కులస్తులపై దౌర్జన్యానికి పాల్పడుతున్న ఈ రాక్షస పాలన అంతం కావాలని పలు గ్రామాలలో విస్తృత ప్రచారం చేపట్టారు. రాయదుర్గం అభివృద్ధికు గతంలో కృషిచేసిన కూటమి అభ్యర్థి కాలు శ్రీనివాసులును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ యు హనుమంత రెడ్డి, ఓబులాపురం తాయప్ప, బసవన గౌడ, టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



## గ్రామాలలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన పోలీసులు



**డి హీరేహాళ్, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని సిద్దాపురం, హిరేహాళ్ గ్రామాలలో ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ గురు ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ప్రతి గ్రామంలో ప్రజలు అవాంఛనీయ సంఘటనలకు కానీ, విధ్వంసాలకు గొడవలకు కానీ, తావు లేకుండా ప్రజలంతా స్నేహ పూరిత భావంతో మెలగాలని ఆ గ్రామ ప్రజలకు ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి తెలిపారు. అనంతరం ఈ గ్రామాలలో బిఎస్ఎఫ్ సిబ్బందితో కలిసి ఫ్లాగ్ మార్చును నిర్వహించారు.

## ప్రలోభాలతో పార్టీలోకి చేర్చుకున్నారు..

**– గంటల వ్యవధిలోనే యశ్వంత్ చౌదరి సమక్షంలో టీడీపీలో చేరిక**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం మండలం విట్లంపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులను ప్రలోభాలకు గురి చేసి, మాయమాటలు చెప్పి వైసీపీ కండువా కప్పించారు. అయితే గంటల వ్యవధిలోనే వారి ప్రలోభాలా నుండి బయటికి వచ్చి కళ్యాణదుర్గం తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి అమిలినేని సురేంద్ర బాబుకు మద్దతుగా ఆయన తనయుడు యశ్వంత్ చౌదరి సమక్షంలో అన్వర్, రామాంజనేయులు, గణేష్, నాగరాజు పసుపు కండువా కప్పుకున్నారు. వారితో పాటు వైసీపీ పార్టీ నుంచి తిప్పేస్వామి కూడా పసుపు కండువా కప్పుకున్నారు. సురేంద్ర బాబు మాత్రమే అభివృద్ధి చేయగలరనే నమ్మకంతో తిరిగి పార్టీలోకి చేరామని చెప్పారు.

# జాతీయ సాఫ్ట్ టెన్నిస్ పోటీలకు జిల్లా క్రీడాకారుడు ఆరోన్ రోనాల్డ్ఇన్హో

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జాతీయ సాఫ్ట్ టెన్నిస్ క్రీడా పోటీలకు జిల్లాలోని గుంతకల్లు పట్టణానికి చెందిన ఆరోన్ రోనాల్డ్ఇన్హో ఎంపికయ్యాడని జిల్లా సాఫ్ట్ టెన్నిస్ ప్రధాన కార్యదర్శి మేరీ జ్యోతి తెలిపారు. విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు జిల్లా నుంచి ఇద్దరు క్రీడాకారులు ఎంపికయ్యారని ఆమె తెలిపారు. జిల్లా నుంచి ఆరోన్ తో పాటు భాను ప్రకాష్లు ఎంపిక య్యారని ఆమె తెలిపారు. ఈనెల 29 నుంచి జూన్ రెండవ తేదీ వరకు పంజాబ్ రాష్ట్రం లోని మొహాలీలో జరిగే జాతీయస్థాయి పోటీలలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారని ఆమె అన్నారు. జాతీయస్థాయి పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు.

## టిడిపికి భారీ షాక్...

**– తెదేపాలో 40 సంవత్సరాలుగా ఉన్న కుటుంబాలు వైసీపీలో చేరిక..**

**– నేటి సంఘం అధ్యక్షులు హనుమేష్ రెడ్డి ఆధ్వర్యంలో.. వైవిఆర్ సమక్షంలో**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

రాజకీయ చైతన్యానికి ప్రతీక అయిన గుంతకల్ నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీకి దెబ్బ మీద దెబ్బ తగులుతోంది. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి గత 40 సంవత్సరాలుగా టిడిపిలో ఉన్న గుంతకల్ మండలం అయ్యావారిపల్లి గ్రామానికి చెందిన పలు కుటుంబాలు నీటి సంఘం అధ్యక్షులు హనుమేష్ రెడ్డి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. గ్రామంలో హనుమేష్ రెడ్డి అందరివాడుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తూ.. అందరి మన్ననలు పొందారు. ఈ నేపథ్యంలో ఆయనతో పాటు 10 కుటుంబాలు గుంతకల్ శాసనసభ్యులు వై వెంకటరామిరెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నాయి. ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డి పార్టీలోకి చేరిన హనుమేష్ రెడ్డి, హనిమిరెడ్డి, వెంకటేష్ రెడ్డి, జయరాం రెడ్డి తదితరులకు వైసిపి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో అయ్యావారిపల్లి గ్రామ సర్పంచ్ శివరామిరెడ్డి, మాజీ ఎంపీటీసీ సర్వోత్తమ రెడ్డి, పార్థీశ్వర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా నుంచి జనసేన పార్టీలోకి చేరికలు...

**– జనసేన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**

అనంతపురం విద్య మేజర్ న్యూస్ :



వైకాపా నుంచి అనంతపురం అర్బన్ నియోజక వర్గానికి చెందిన 5,12,48 డివిజన్ లకి చెందిన దాదాపు 20కుటుం బాలు జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సేవాస్ఫూర్తి ,పోరాట పటిమకు ఆకర్షితులై జనసేన పార్టీ మహిళా కార్యాలయం అనంతపురం లో రాయలసీమ రీజినల్ ఉమెన్ కో ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత ఆధ్వర్యంలో పార్టీలోకి చేరారు. వీరికి ఆమె పార్టీ కండువా వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వైకాపా పాలనవల్ల ప్రజలు విసిగి పోయి ఉన్నారని అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశా నిస్పృహలతో ఉన్నారని భవిష్యత్తు జనసేన పార్టీదే అని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని ప్రజలకు సుపరిపాలన అందిస్తామన్నారు. పార్టీలోకి చేరిన వారు వరలక్ష్మి ప్రముఖ వ్యాపార వేత్త హరికృష్ణ సంజయ్ లలితమ్మ సురేష్ బిబియా మాబ్జా ఫర్జానా రుక్సానా, సురేఖ హేమలత శివయ్య అనిత కృష్ణ అక్షయ వెంకటేష్ వలి రహంతుల్లా మహబూబ్ భాషా ఉన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నగర ప్రధాన కార్యదర్శి పెండ్యాల చక్రపాణి నాయకులు ప్రసాద్ వీర మహిళలు శైలజ యమున గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే పల్లెల పురోభివృద్ధి సాధ్యం

**– గుమ్మనూరు జయరాం**

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పామిడి, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే పల్లెల పురోభివృద్ధి సాధ్యపడుతుందని మాజీ మంత్రి, గుంతకల్లు నియోజకవర్గం అసెంబ్లీ ఎన్డీయే కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మండలంలోని రామరాజు పల్లి, ఎదురూరు, అక్కజాంపల్లి, గజరాంపల్లి, పొగరూరు గ్రామాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి టీడీపీ ప్రజలకు అందజేసే సంక్షేమ పథకాలు పై అవగాహన కల్పించారు. అలాగే ఆయా గ్రామా ల్లోని సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి తగిన పనులు చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు రఘువీరయ్య ఆచారి, నాగిరెడ్డి, విజయ భాస్కర్నాయుడు, ముసలి రెడ్డి, మారుతి వరప్రసాద్ రెడ్డి .తదితరులు పాల్గొన్నారు.



# వెన్నుతట్టిన వారిని, వెన్నుపోటుదారుడిని మరువకూడదు

**– జగన్ సర్కారు కాపులను దారుణంగా మోసం చేసింది – 5శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోవడం దారుణం**

**– రాష్ట్ర కాపు సంఘం నాయకుల ఆగ్రహం – దగ్గుపాటి గెలుపు కోసం బలిజలంతా పని చేయాలని పిలుపు**

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎవరైనా సరే వెన్నుతట్టి ప్రోత్సహించిన వారిని... వెన్నుపోటు పొడిచిన వారు మర్చిపోకూడదని.. అలాగే కాపులను వెన్నుతట్టిన ప్రోత్సహించిన చంద్రబాబును.. వెన్నుపోటు పొడిచిన జగన్ రెడ్డి మర్చిపోకూడదని రాష్ట్ర కాపు జేఏసీ నాయకులు సూచించారు. అనంతపురం అర్బన్ టీడీపీ కార్యాలయంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి, కాపు సంఘం జేఏసీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, తెలుగు రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆకుల రామకష్ణ, కాపు రాష్ట్ర జేఏసీ నాయకుడు ఆరేటి ప్రకాష్, రాష్ట్ర బీజేపీ కౌన్సిల్ మెంబర్ రామ్మూర్తి, తెలుగుదేశం పార్టీ కార్య నిర్వాహ కార్యదర్శి గాజుల ఆదెన్న, కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళి ఇతర నాయకులు మీడియాతో మాట్లాడారు. ఈ ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమికి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కాపు జాతిని వైఎస్సార్సీపీ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల (ఈడబ్ల్యూఎస్) కింద 5% రిజర్వేషన్లు అమలు చేయకపోవడం వల్ల సమాజానికి చెందిన విద్యార్థులు నష్టపోతున్నారు. ఎన్నికల ముందు కాపులకు ప్రత్యేకంగా సంవత్సరానికి రెండు వేల కోట్ల రూపాయలు లెక్కన ఐదు సంవత్స రాలకి 10 కోట్ల రూపాయలు ఖర్చు పెడతానని ఎన్నికల వాగ్దానంలో చెప్పారని.. కానీ ఇంతవరకు ఈ మూడు సంవత్సరాలలో ఆయన ఖర్చు పెట్టింది 1490 కోట్లు మాత్రమేనన్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన ఒక్కరికి కూడా సబ్సిడీపై రుణాలు ఇవ్వలేదని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వంలో కాపు నేస్తం ద్వారా విదేశీ విద్యకు అర్హులైన పిల్లలకు 15 లక్షల వరకు దఫాలవారీగా చెల్లించేవారని... కానీ ఈ వైసీపీ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని పూర్తిగా ఆపేసిందన్నారు. టీడీపీ ప్రభుత్వంలో కాపులకు వ్యాపార అభివృద్ధి కోసం బీసీ కార్పొరేషన్ ద్వారా లక్ష రూపాయలు వరకు ఆర్థిక సాయం చేసేదని.. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక దానిని తొలగించారన్నారు.



అందుకే కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతపురంలో దగ్గుపాటిని గెలిపించేందుకు బలిజలు ముందుకు రావాలని విజ్ఞప్తి చేశారు. జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవానీ రవికుమార్ మాట్లాడుతూ రాష్ట్ర జేఏసీతో పాటు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు తాము 14నియోజకవర్గాల్లో కూటమి గెలుపు కోసం పని చేస్తామన్నారు. మరోవైపు కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళీ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేసి.. కనీసం డైరెక్టర్లకు కుర్చీలు కూడా ఇవ్వలేదన్నారు. చంద్రబాబు హయాంలో వేలాది మంది కాపులకు ఈ జిల్లాలో న్యాయం జరిగిందన్నారు. అందుకే మరోసారి చంద్రబాబును గెలిపించుకునేందుకు బలిజలంతా పని చేస్తామన్నారు.

రాయలసీమ బలిజ సంఘం అధ్యక్షుడు పాములాయి వెంకటేష్ మాట్లాడుతూ గతంలో చిన్నచిన్న పొరుపాట్లు జరిగాయని.. మరోసారి వాటిని జరగనివ్వమన్నారు. పేద బలిజ విద్యార్థులు ఎక్కువ శాతం చదువుకున్నారంటే అది చంద్రబాబు వలనేనన్నారు. అనంతపురంలో దగ్గుపాటిని గెలిపించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలోజనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భవానీ రవికుమార్, రాయల్ మురళి, గల్లా హర్ష, బొప్పా రామకృష్ణా, పావురాల శేఖర్, పూలపాండు, గుర్రం నాగభూషణ, ధనుంజయ్, రవి, ప్రమీల, శకుంతల, గంగాదేవి, రాణి తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యం

**మొదటి పేజీ తరువాయి**

తెలిపారు. అదేవిధంగా రాబోయే రెండేళ్లలో ప్రతి చెరువుకు నీళ్లు ఇచ్చి ప్రజల రుణం తీర్చుకుంటానని అమిలినేని సురేంద్రబాబు అన్నారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య పై, వైసిపి నేత ఉమామహేశ్వర నాయుడు పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నిరుద్యోగులకు పరిశ్రమలు తీసుకువచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అందుకు మే 13న ప్రతి ఒక్కరు సైకిల్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను మంచి మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నాడు కోడి కత్తి డ్రామా నేడు గులకరాయి డ్రామాలను ఆడుతున్నారని వీటిని రాష్ట్ర ప్రజలు నమ్మరని అన్నారు రానున్న ఎన్నికల్లో వైసీపీకి డిపాజిట్లు కూడా రావని టిడిపి ప్రభుత్వం రాగానే మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే తమ జాతీయ నేత చంద్రబాబు నాయుడు పెడతారని అన్నారు టిడిపి ప్రభుత్వంలోనే బడుగు బలహీన వర్గాలకు సముచిత స్థానం కల్పించడం జరిగిందని ఒక్క ఛాన్స్ పేరుతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని మండిపడ్డారు వ్యవస్థలను చట్టాన్ని చేతిలోకి తీసుకొని రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారని కల్తీ మద్యంతో అనేకమంది ఆరోగ్యాలు దెబ్బతిన్నాయని అభివృద్ధి చేతకాక బడులకు గుడులకు రంగులు వేయించుకొని రాక్షస ఆనందం పొందుతున్నారని వైసీపీ ప్రభుత్వంపై మండిపడ్డారు . ప్రజల సమస్యలను దగ్గర నుంచి చూసి 6 గ్యారంటీలు సూపర్ సిక్స్ రూపొందించినట్లు ఐదేళ్లలో తన ఆరు గ్యారెంటీలు హామీలను తప్పకుండా నెరవేరుస్తామని మద్యపాన నిషేధం అమలు చేస్తానని మాయ మాటలు చెప్పి అదే మద్యపానాన్ని సొంతంగా నడుపుతున్నారని లిఫ్ట్ ఇరిగేషన్ కాలువలను పూర్తి చేయడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మీ అమూల్యమైన ఓటును టిడిపి, బిజెపి, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆమిలినేని సురేంద్రబాబు ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ లను ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సీనియర్ నాయకులు, కుందుర్పి మండల సీనియర్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం అభివృద్ధిని సాధిద్దాం : జేసీ అస్మిత్ రెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** సైకిల్ గుర్తుకు ఓటు వేద్దాం అభివృద్ధిని సాధిద్దాం అంటూ తాడిపత్రి పట్టణం లోని హరిజనవాడలో తెలుగు దేశం పార్టీ ఉమ్మడి కూటమి అభ్యర్థి జేసీ అస్మిత్ రెడ్డి మంగళ వారం ప్రచారం నిర్వహించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీలో భాగంగా జేసీ అస్మిత్ రెడ్డి తాడిపత్రి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కదిరి శ్రీకాంత్ రెడ్డి, బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ రంగనాథ్ తో కలిసి వార్డులో పర్యటిస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల ను అడిగి తెలుసుకున్నారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీని మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీకి ఓటు వేయండి.. అభివృద్ధికి తోడ్పడండి..

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పామిడి, మండలంలోని వచ్చే సాధారణ ఎన్నికల్లో వైసీపీకి ఓటు వేసి అభివృద్ధికి తోడ్పడాలని గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి పేర్కొ న్నారు. మండలంలోని దేవరపల్లి గ్రామంలో మంగళవారం సాయంత్రం విస్తృతం గా వైసీపీ ప్రచారంను చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి గుంత కల్లు శాసనస భ్యులు వై వెంకటరామరెడ్డి చేసిన అభివృద్ధిపై అవగాహన కల్పిం చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రతి పల్లె ప్రగతిబాటలో నడవాలంటే వైసీపీని ఆశీర్వదించాలన్నారు. వైవీఆర్ నేతృత్వంలో ప్రతి గ్రామాన్ని స్థానిక నేతల సమన్వయంతో అభివృద్ధి చేపడతామన్నారు. అలాగే ప్రభుత్వం నుంచి ప్రతి సం క్షేమ పథకాన్ని ఇంటింటికీ చేరుస్తామన్నారు. ఓటుతో ఆదరించాల్సిన అవసరం ఎం తైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో



ఎంపీపీ మురళీమోహన్ రెడ్డి, వైసీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్కలూరు దిలీప్ రెడ్డి, ఆర్ సీ వెంకట్రామిరెడ్డి, చుక్కలూరు రామకృష్ణారెడ్డి, నీలూరు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీని గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే గడప గడపకు ప్రచారం



తలుపుల, మేజర్ న్యూస్ : కదిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మక్బూల్ అహ్మద్ ఫ్యాను గుర్తు కు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కదిరి అసెంబ్లీ ఇన్చార్జ్ పూల శ్రీనివా సులు రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తర్ చాంద్ బాషా, వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వజ్ర భాస్కర్ రెడ్డి లు ఓట ర్లను కోరారు. సోమ వారం మండ లంలోని గుండువారిపల్లి పంచాయతీలో వైసీపీ నాయకులు విస్తృత ప్రచారం నిర్వ హించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు గురించి మరోసారి ప్రజలకు వివరించి, ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మేనిఫెస్టోలో ప్రకటించిన హామీలను సైతం ప్రజలకు తెలియజేస్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. నాయకులు రాక సందర్భంగా గ్రామాల ప్రజల సైతం హర్షం వ్యక్తం చేస్తూ ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## మొరాయించిన 108 వాహనం.. ఇబ్బందులు పడ్డ సిబ్బంది




అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ : పామిడి, వైసీపీ ప్రభుత్వంలో 108 వాహనాలు కుయ్ కుయ్ అంటూ బాధితులను దవాఖానాలకు చేరుస్తున్నాయంటూ వైసీపీ నేతలు ఉదరగొట్టారు. అయితే పామిడి ప్రభుత్వాసుపత్రిలో 108 వాహనం మొరాయించింది. 108 సిబ్బం ది, స్థానికులు ఆ వాహనాన్ని తోసినా స్టార్ట్ అవ్వలేదు. దీంతో చూపరులు కుయ్ కుయ్ అనాల్సిన 108 వాహనం నయ్ నయ్ అంటూ మొండికేసిందని సెటైర్లు వేశారు. 108 వాహనాల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ఇలా సిబ్బందికి ఇబ్బం దులు తలెత్తుతున్నాయని మండిపడుతున్నారు. అత్యవసర సమయాల్లో వాహనాలు ఇలా మొరాయిస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నిస్తున్నారు.

## వైసిపి నాయకుడిపై దాడి..

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగర శివారులోని రామకృష్ణ కాలనీలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నగేష్ పై కొందరు గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం సాయంత్రం దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన సంఘటన చోటుచేసుకుంది. బాధితుడు తెలిపిన మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. నగర శివారులోని రామకృష్ణ కాలనీ వద్ద తన కోసం కాపు కాసిన కొందరు ఒక్కసారిగా కారం చెల్లి కొడవళ్లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేసాడు. దీంతో గమనించిన స్థానికులు అతనిని హుటాహుటిన అనంతపురం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. ఇటీవల కాలనీకి చెందిన పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నుంచి టిడిపిలోకి వెళ్లడంతో గత వారం రోజుల నుంచి ఇరు వర్గాల మధ్య మాటల యుద్ధం కొనసాగుతున్న నేపథ్యంలో ఈ దాడి జరిగినట్లు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అయితే ఈ సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సమస్యాత్మక గ్రామాలపై పోలీసుల ప్రత్యేక దృష్టి...



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని సమస్యాత్మక గ్రామాలపై ఆయా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఎన్నికల వేళ ఎలా మెలగాలో గ్రామసభల ద్వారా ప్రజలకు దిశానిర్దేశం చేస్తున్నారు. గొడవలు, అల్లర్లకు దూరంగా ఉండాలని సూచిస్తున్నారు. ప్రశాంత ఎన్నికలే మాలక్ష్యం... స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ఓటు వేయమని సూచిస్తూ ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంపొందిస్తున్నారు. జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ %ఖూా% గారి ఆదేశాలతో డీఎస్పీలు, సి.ఐ లు, ఎస్సైలు గ్రామసభలు నిర్వహించి ప్రజల్ని సమాయత్తం చేస్తున్నారు. ప్రతీ ఒక్కరూ ఎన్నికల నియమ నిబంధనలు పాటించాలని కోరుతున్నారు.

## జోరుగా ప్రచారాన్ని కొనసాగించిన ఎమ్మెల్యే సతీమణి అపర్ణ రెడ్డి

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండలంలోని ఎమ్మె ల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి సతీమణి దుద్దు కుంట అపర్ణ రెడ్డి జోరుగా ఎన్నికల ప్రచారాన్ని కొనసాగిస్తు న్నారు. మంగళవారం మండలంలోని ఆది ఆంధ్ర పల్లి, పాత బత్తులపల్లి, కొత్త బత్తలపల్లి, తోలేటి వారిపల్లి, పుల్ల గూర పల్లి గ్రామాలలో ఎమ్మెల్యే సతీమణి అపర్ణ రెడ్డి ఇంటింటా పర్యటిస్తూ వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే దుద్దు కుంటను శ్రీధర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలి పించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్య కర్తలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జగన్ పాలనలో రాష్ట్రం సుభిక్షం

### - వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్



తనకల్లు, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి పాలనలోని రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని అన్ని వర్గాలకు సమానమైన సంక్షేమ అందిస్తున్నా రని ఇలాంటి ముఖ్య మంత్రి పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని కదిరి వైయస్ఆర్సీపీ ఎమ్మె ల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని దిగువ తొట్లిపల్లి పంచాయ తీలోని యర్రబెల్లి వాండ్లపల్లి, మబ్బు వారి పల్లి, దిగువ తోట్లపల్లి గ్రామాలలో కదిరి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ తోపాటు ఇస్మాయిల్, సాదత్ అలీ ఖాన్ లు, మండల నాయకులతో ఎన్నిక ల ప్రచారంలో భాగంగా ప్రతి గడపకు కరప త్రాలు పంచుతూ గత ఐదు సంవత్సరాలలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలను వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి నన్ను అత్యధిక మెజార్టీతో గెలిపించా లని ఓటర్లను కోరారు. ఈ సందర్భంగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో అన్ని వర్గాల ప్రజలు సుభిక్షంగా ఉన్నారని ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చిన గొప్ప వ్యక్తి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని, ఆయన పేరు చెబితే రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు గుర్తు రావడంతో పాటు పేద ప్రజల అభి వృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు చేప ట్టి ప్రజల మనసులో చెరగని ముద్ర వేసు కున్నారు..రాష్ట్రాన్ని 14 ఏళ్లు పాలనలో చంద్రబాబు నాయుడు పేరు చెబితే గుర్తుపట్టే పథకం ఒకటి కూడా లేకపోవడంతో పాటు కరువు, కాటకాలతో ప్రజలు అల్లాడిన పరి స్థితి అన్నారు. ఈ పరిస్థితులను ప్రజలం దరూ గమనించి మరోసారి ముఖ్య మంత్రిగా జగన్మోహన్ రెడ్డిని గెలిపించు కోవా ల్సిన ఆవశ్యకత ఎంతో ఉందన్నారు. అలాగే ప్రతి ఒకరు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి పార్లమెంట్ అభ్యర్థి శాంతమ్మని ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ ని గెలిపిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి, కొక్కంటి శ్రీనివాసులు నాయు డు, బైకు భాస్కర్ రెడ్డి, అశోక్ వర్ధన్ రెడ్డి, సర్పంచ్ సురేష్ కుమార్ రెడ్డి, భక్తవత్స ల రెడ్డి సంజీవరెడ్డి, గణేష్ రెడ్డి, పోలం సిద్ధారెడ్డి బాబా ఫక్రుద్దీన్, మబ్బు మోహన్ రెడ్డి, మహేష్ రెడ్డి శివ శంకర్ రెడ్డి బీరప్ప, ఇటికే వెంకట రమణ, కలాం రాందే శాయి సర్పంచ్ రామ చంద్ర రెడ్డి, ముస్తఫా, రహంతుల్లా రెడ్డిపీరా,జంగం రెడ్డి శ్రీకంఠ రెడ్డి, ఆయుబ్, సిఆర్ పల్లి మాజీ సర్పంచ్ చాంద్ బాషా, ఇక్బాల్, బాబ్జాన్ వైఎస్ఆర్సిపి నాయ కులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అభివృద్ధి కొనసాగాలంటే వైసీపీని గెలిపించాలి..

### - వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు - అనంతపురం ఎంపీ అభ్యర్థి శంకర నారాయణ



గార్లదిన్నె మేజర్ న్యూస్ : జగన్ అంటే సంక్షేమ పాలన చంద్రబాబు అంటే కరువుపాలనని శింగనమల వైఎస్ఆర్ సిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు అన్నారు. గార్లదిన్నె మండలం మర్తాడు గ్రామంలో "మన ఊరికి మన వీరా" కార్యక్రమంలో భాగంగా పార్టీ శ్రేణులు, అనంతపురం ఎంపీ అభ్యర్థి ఎం. శంకర్ నారాయణ, జిల్లా పార్టీ అధ్యక్షులు పైలా నరసింహయ్య, మాజీ ఏడిసిసి చైర్మన్ పామిడి వీరాంజనేయులు, రాష్ట్ర రజక కార్పొరేషన్ చైర్మన్ రంగన్నతో కలసి గడపగడపకు వైయస్సార్ ఎన్నికల ప్రచారాన్ని వీరాంజనేయులు నిర్వహించారు. వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు, ప్రజలు గజమాల, శాలువాలతో సన్మానించారు. ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరించారు. రోడ్ షోలో పాల్గొన్నారు. రానున్న ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన తనను, ఎంపీ అభ్యర్థి అయిన శంకర్ నారాయణను మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. వారు మాట్లాడుతూ.. మళ్లీ ఐదేళ్ల పాటు సంక్షేమ పథకాలు అమలు కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి మరోసారి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు. అబద్దాల పునాదులపై గాలి మేడలు కట్టడం చంద్రబాబు నాయుడికి వెన్నతో పెట్టిన విద్య అని అన్నారు. ఓట్ల కోసం అలవి కాని వాగ్ధానాలు చేయకుండా, నిజాలు నిర్భయంగా చెప్పి, కచ్చితంగా తాను ఏమి చేయగలడో, అవి మాత్రమే మేనిఫెస్టోలో పెట్టిన గొప్ప నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అని చెప్పారు. అధికారం కోసం చంద్రబాబు ఎన్ని అబద్ధాలైనా ఆడతారని ధ్వజమెత్తారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చిన తనకు ప్రజల కష్టాలు తెలుసని, నియోజకవర్గ ప్రజలు తనను మెజార్టీతో గెలిపిస్తే.. సేవకుడిగా పనిచేస్తానని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ రెడ్డి, మండల కన్వీనర్ కణంపల్లి నరేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి ఎంపీపీ వెంకట్ నారాయణ కొంచెం రామ్మోహన్ రెడ్డి , వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాతృ మరణాలు అరికట్టాలి

### - జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ .ఈ బి దేవి



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ.బి దేవి అధ్యక్షతన గత మాసంలో జిల్లాలో జరిగిన మాతృమరణాలు కు గల కారణాలు పైన సంబంధిత ఆ ప్రాంత డాక్టర్స్, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సందర్భంగా జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ మాతృమరణాలు శిశుమరణాలు నివారించాలని, ముక్యంగ.శిశు మరణం కానీ మాతృ మరణం కానీ జరిగినప్పుడు. మరణానికి గల కారణాలు తెలుసుకొని. మరో సారి అలాంటికారణంతో మరణం జరగకుండా డాక్టర్స్, సిబ్బంది తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఐసిడియస్. ప్రాజెక్టు వారు. గర్భిణీ స్త్రీ లకు అందించే న్యూట్రిషన్ ఫుడ్ ను వారు సంపూర్ణముగా తీసుకొనేలా చూసి. రక్త హీనతతో. బాధ పడకుండా చూడాలని ఆదేసించారు ,అలాగే మాతృ మరణం జరిగినపుడు. జిల్లా నోడల్ టీం కూడా చేత్రస్థాయికి వెళ్లి విచారించాలన్నారు. ప్రతి గర్భిణీ స్త్రీని 12 వారలు లోపు రిజిస్ట్రార్ చేసుకొని. ఆమెకు అన్నిరకాల వైద్య పరీక్షలు. వైద్యసేవలు అందించాలని కోరారు ,ఏ తల్లి ప్రసవ అనంతరం అధిక రక్తస్రావంతో మరణించ కూడదని , ప్రతి గర్భిణీ స్త్రీని పరీక్షించాలని. ప్రమాదకర లక్షణాలు వున్న గర్భిణీ స్త్రీల పట్ల తగిన జాగ్రతలు తీసుకొంటూ సుఖప్రసవం జరిగేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో మదర్ అండ్ చైల్డ్ హెల్త్ నోడల్ ఆఫీసర్ డాక్టర్ .యుగంధర్ మాట్లాడుతూ రక్త హీనత వున్నా ,గుండె సంబంధిత సమస్యలు వున్నా ,తక్కువ ఎత్తు ,,తల్లి గర్భంలో ఉమ్మనీరు తక్కవ వున్నా ,బిడ్డ పెరుగుదల లేకపోయిన , హై రిస్క్ గర్భవతులను గుర్తించి వారికీ ప్రత్యేక వైద్యసేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో ,డి ఐ ఓ డా యుగంధర్ ,ప్రభుత్వ ఆసుపత్రి వైద్య నిపుణులు డా నవీన్ ,, డా షంషాద్ బేగం ,ఐ సి డి యస్ ప్రాజెక్ట్ డైరెక్ట. డా శ్రీదేవి ,యం పి హెఛ్ ఈ ఓ లక్ష్మన్న , ఎంపిహెఛ్ యస్ హేమలత , ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష



**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని సప్తగిరికాలనీలో మంగళవారం ఉదయం వైసిపి నాయకులు, ఎంపిపి గంగమ్మ వెంకటరత్నం ఆధ్వర్యంలో ఉదయం ఇంటింటికి వెళ్ళి జగనన్న సంక్షేమ పథకాల గురించి ప్రతి గడపగడపకు వెళ్ళి ప్రచారం నిర్వహించారు. జగనన్న పథకాలే శ్రీరామరక్షగా నిలిచాయని ప్రజలకు వివరిచారు. వైసిపి పాలన వల్ల ప్రతి ఒక్కరు లబ్ధి పొందారని, నేతన్నలకు నేతన్న నేస్తం, రైతులకు రుణమాఫి, ప్రతి మహిళకు వివిధ సంక్షేమ పథకాలు అందించిన ఘనత మాదే అని, ప్రతి ఒక్కరు ఈ సారి కూడా ఫ్యాను గుర్తుకు ఓటేసి అటు జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకోవడంతో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ని భారి మెజారిటితో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో రాష్ట్ర యస్సి సెల్ సంయుక్త కార్యదర్సి గజేంద్ర, నరసింహమూర్థి, ఆదినారాయణరెడ్డి, బాబు, ఎంపిటిసి సాయిరాం, ఈదులబళాపురం ఆదినారాయణ, గూడురు రమేష్, వార్డు మెంబరు లక్ష్మిరెడ్డి, వార్డు మెంబరు గాజుల శ్రీకాంత్, నాగమణి, జయమ్మ, గువ్వగుట్టపల్లీ ఆదినారాయణ, శ్రీరాములూ, వార్డు మెంబరు నాగభుషణ, గోవిందరెడ్డి, సూరి, వైకాపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గోన్నారు.

### మంత్రి ఉషశ్రీచరణ్ ఆధ్వర్యంలో

# వైసీపీలోకి చేరిన 137 కుటుంబాలు



**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండల పరిధిలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి వర్యులు పర్యటిస్తున్న సమయంలో పలు పంచాయతీల నుండి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై రాష్ట్ర స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు మరియు పెనుకొండ నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.వి.ఉషా శ్రీచరణ్ మరియు హిందూపూర్ పార్లమెంట్ అభ్యర్థి బోయ శాంతమ్మ సమక్షంలో టిడిపి పార్టీని వీడి వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలోకి చేరిన వారికి కండువాలు సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి వర్యులు మాట్లాడుతూ మన ఇండియన్ పొలిటికల్ సూపర్ స్టార్ జగనన్న అందించిన సంక్షేమ పాలన దేశ చరిత్రలోనే ఆదర్శ ప్రాయమన్నారు. దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డికి సమానంగా మేనిఫెస్టోనీ 99% అమలు చేసిన ఘనత ఒక్క మన జగనన్నకే దక్కుతుందని గర్వం వ్యక్తం చేశారు. అమలు కాని మేనిఫెస్టోలతో అమాయక ప్రజలను మభ్యపెట్టి అధికారం కోసం దొంగ హామీలను మూటకట్టుకొని మనపైన గుమ్మరించడానికి వస్తారు అప్రమత్తంగా ఉండాలన్నారు. మరలా సంక్షేమ పరిపాలన కావాలన్న పథకాలు ప్రతి గడపకు చేరాలన్నా ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించి మన పెనుకొండ గడ్డపై వైసిపి జెండా ఎగరవేయడానికి పాత్ర దారులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు కన్వీనర్ తిమ్మయ్య, బి నారాయణ రెడ్డి, సి నారాయణ రెడ్డి, మారుతి రెడ్డి, ఎన్ నారాయణరెడ్డి, పద్మా అకులప్ప, వైసిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపికి భారీ షాక్



**పరిగి, మేజర్ న్యూస్ :** పరిగి మండలంలోని కోడిగనహల్లి పంచాయితీ పెద్దిరెడ్డిపల్లి గ్రామం నుంచి తెలుగుదేశం పార్టీ మహిళా ప్రధాన కార్యదర్శి అనురాధ టిడిపిని వీడి లక్ష్మి రెడ్డి, ప్రభాకర్, శివరాం రెడ్డి ఆధ్వర్యంలో ఉషశ్రీ చరణ్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అనంతరం కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. అనురాధ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఆకర్షితులై తెలుగుదేశం పార్టీ నుండి వైయస్సార్ పార్టీలోకి చేరానని ఆమె తెలిపారు. ముఖ్యంగా రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్ పార్టీ ప్రభంజనం గాలి వీస్తుందని 2024 సార్వత్రిక ఎన్నికల్లో కూడా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయడం సత్యం అని పెనుగొండ కూడా ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ మరియు ఎంపి అభ్యర్థిగా బోయ శాంతమ్మ అఖండ మెజారిటీతో గెలవడం తథ్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో లక్ష్మిరెడ్డి, శివరాం రెడ్డి ప్రభాకర్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్సీపి కార్యాలయం ప్రారంభం



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని నూతన మండల వైయస్సార్సీపి పార్టీ కార్యాలయంను వేద పండితుల సమక్షంలో వేదమంత్రాల సాక్షిగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలం ఎంపీపీ పుష్పావతి భీంరెడ్డి, జేసీయస్ కన్వీనర్ భరత్ రెడ్డి, జడ్పీటీసీ హనుమంతు, యువజన మండల్ నాయకులు దేశాయి సిధార్త్, మాజీ సర్పంచ్ దేశాయి చంద్రనాథ్, మండల్ కన్వీనర్ బసన్న, బీసీ సేల్ మండల్ కన్వీనర్ గిరిబాబు, సచివాలయం కన్వీనర్ నాగరాజు, కో అప్షన్ మెంబెర్ లతీఫ్, మలాపురం రామాంజినేయులు, ఉలిగన్న యూవరాజ్ ,ముప్వ హనుమంత్, మంగళ హనుమంత్, బెస్త ఏరిస్వామి జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుంకన్న, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కర్నాటక మద్యం పట్టివేత

**-రెండు కార్లు స్వాధీనం.. ఒకరు అరెస్టు.. మరోకరు పరారు**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** కర్ణాటక నుండి అక్రమంగా తరలిస్తున్న మద్యాన్ని పట్టిఎ ేసినట్లుగా సిఐ సుబ్బరా యుడు తెలియజేశారు. సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా బెంగళూరు, హైదరాబాదు హైవేపై తనిఖీలు చేస్తుండగా బెంగళూరు వైపు నుండి కెఎ01ఎఇ2670 కారులో రుద్రంపేటకు చెందిన బోయ మాధవ్ 20బాక్సులు హైవార్డ్స్ చీప్ లిక్కర్‌లను, అలాగే ఎపి02 సిహెచ్6342కార్లులో పామిడి మండలం ఎద్దులపల్లికి చెందిన శేఖర్ 20బాక్సుల కర్ణాటక మద్యాన్ని తరలిస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. నిందితుల్లో ఒకరైన బోయ మాధవ్‌ను అరెస్టు చేయడంతో పాటు రెండు కార్లను స్వాధీనం చేసుకున్నామని, శేఖర్ పరారవడం జరిగిందని, కేసు నమోదు చేసి దర్యాప్త చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# టిడిపిలోకి వరదలా చేరికలు

**-మల్లా కాల్వ నుంచి 25 కుటుంబాలు వైసీపీకి గుడ్ బై**
**-పరిటాల శ్రీరామ్ సమక్షంలో చేరిక**



**ధర్మవరం మేజర్ న్యూస్..** ధర్మవరం నియోజకవర్గంలో వైసీపీ నుంచి గుడ్ బై చెప్పే వారి సంఖ్య భారీగా పెరుగుతోంది. వైసీపీకి రాజీనామా చేసి టిడిపి, బిజెపి పార్టీలో చేరుతున్నారు. ధర్మవరం రూరల్ మండలం,మల్లకాల్వ గ్రామానికి చెందిన రామ్మోహన్ రెడ్డి,నారాయణరెడ్డి,జనార్ధన్ రెడ్డి,నాగిరెడ్డి,అశోక్ రెడ్డి,చెన్నకేశవ రెడ్డి తదితర 25 కుటుంబాలవారు స్థానిక గ్రామ, మండల టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ గారు సమక్షంలో వైకాపా నుంచి టీడీపీలోకి చేరారు. వీరందరికీ పరిటాల శ్రీరామ్ కండువాళ్లు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఎన్డీఏ ఉమ్మడి అభ్యర్థులుగా అసెంబ్లీ పార్లమెంటు నుంచి పోటీ చేస్తున్న సతీష్ కుమార్ యాదవ్ కమలం గుర్తుకి టిడిపి తరపున పోటీ చేస్తున్న పీకే పార్థసారథి సైకిల్ గుర్తుకి ఓటు వేసి వేయించి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

## వడదెబ్బతో వృద్ధుడు మృతి



**బత్తలపల్లి మేజర్ న్యూస్ :** మండలం పరిధిలోని గంటాపురం గ్రామానికి చెందిన ముల్లగూరి రామయ్య (69) వడదెబ్బతో మృతి చెందాడు. బంధువుల తెలిపిన కథనం మేరకు.. రామయ్య గత రెండు రోజుల నుంచి ప్రస్తుతం ఎండలకు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నాడు. సోమవారం రాత్రి తీవ్రంగా ఇబ్బందులు కుటుంబ సభ్యులు బత్తలపల్లి ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు ఆయనకు భార్య వెంకటలక్ష్మి ఇద్దరు కుమారులు ఉన్నారు.

## రాజరాజేశ్వరి నగర్ ఎమ్మెల్యే ప్రచారం



**తాడిమర్రి మేజర్ న్యూస్:** ధర్మవరం నియోజకవర్గం ఎన్డీఏ అభ్యర్థి సత్యకుమార్ కు మద్దతుగా బెంగుళూరు నగరం రాజేశ్వరి నియోజకవర్గ ఎమ్మెల్యే మునిరత్నం నాయుడు మంగళవారం తాడిమర్రిలో ప్రచారం నిర్వహించారు. తాడిమర్రి మండలం లోని దారి తోట గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి కమలం గుర్తుకు ఓటు వేసి సత్యకుమార్ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు గోనుగుంట్ల భూషణ్, మండల కన్వీనర్ కూచి రాము, బిజెపి మండల ఇన్చార్జి కాటమయ్య, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు

### కేంద్ర పార్లమెంట్ బోర్డు సభ్యులు

## షానావాజ్ హుసెన్‌కు ఘన స్వాగతం



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్యసాయి జిల్లాలో కేంద్ర మాజీ పార్లమెంటు వ్యవహారాల శాఖ మంత్రి కేంద్ర పార్లమెంట్ బోర్డ్ సభ్యులు షానావాజ్, హుసైన్ జిల్లా పర్యటనలో భాగంగా కదిరి నియోజకవర్గం బిజెపి జనసేన బలపరిచిన తెలుగుదేశం అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్, ఎన్డీఏ అభ్యర్థి తరపున ఎన్నికల ప్రచారంలో భాగంగా నియోజకవర్గంలో మైనార్టీ నాయకులతో సమావేశం నిర్వహించడానికి విచ్చేసిన మంత్రివర్యులకు శ్రీ సత్యసాయి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు జిఎం శేఖర్ స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో ఉరి వేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** తాగిన మైకంలో ఉరి వేసుకొని వ్యక్తి మృతి చెందినట్లుగా సిఐ సుబ్బరాయుడు తెలియజేశారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మసూద్ బాషా(31) అనే వ్యక్తి మద్యానికి బానిసైన కారణంగా ఆయన భార్య మృతినితో గొడవ పడి పుట్టింటికి వెళ్లిపోవడంతో మనస్థాపం చెందిన తాగిన మైకంలో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఇంట్లోని ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. మృతుడు గతంలో కూడా రెండు సార్లు ఆత్మహత్యకు పాల్పడినట్లుగా తెలిసిందని ఆయన పేర్కొన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఆయన తెలియజేశారు.

## ఇంటింటా మున్సిపల్ చైర్ పర్సన్ ప్రచారం



కదిరి మేజర్ న్యూస్ : ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మున్సిపల్ చైర్ పర్సన్ నజి మున్నీసా సాదిక్ ఖచ్చితంగా ఎమ్మెల్యే అభ్యర్థి బి. ఎస్ మక్బు ల్ హమ్మద్ మద్దతుగా ప్రచార కార్యక్రమాన్ని భారీ ఎత్తున కొనసాగిస్తున్నారు. భాగంగా మంగళవారం 26వ వార్డులో అవార్డు నాయకులు జియా వుద్దీన్, మన్సూర్, రియాజ్, లక్ష్మీదేవి, ఫిరోజ్ భాషాల ఆధ్వర్యంలో ప్రచార కార్య క్రమాన్ని కొనసా గించారు. వాటిలోని ప్రతి ఇంటికి వెళ్లి వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి బిఎస్ మక్బుల్ అహ్మద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని ఓటర్లను చైర్ప ర్సన్ నజీ మున్నీసా సాధిక్ కోరారు. ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి, కదిరి ఎమ్మెల్యేగా బిఎస్ మక్బుల్ అహ్మద్ గెలుపొందితేనే సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగుతాయని వారు ప్రజలకు వివరించారు. టిడిపి వస్తే కనుక సంక్షేమ పథకాలను రద్దు చేస్తుందని.. అందుకే ప్రజలందరూ వైసీపీని ఆదరించాలని కోరారు. అలాగే హిందూపురం ఎంపీగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మ ను సైతం గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ గంగాదేవి, వక్ఫోర్డ్ చైర్మన్ మొగల్ నూరుల్లా, పట్టణా ధ్యక్షుడు కొలిమి జిలాన్, ఉపాధ్యక్షులు భాస్కర్ కౌన్సిలర్ మురళి, రవి, రాంప్ర సాద్, వలి, సీనియర్ నాయకులు ఎహ సాన్, కలందర్ , దొన్ని కోట చాంద్ బాషా, ఆంజనేయులు ఇతర నాయకులు, సోషల్ మీడియా పట్టణ కన్వీనర్ షానవాజ్ మహబూబ్ ఖాన్ లు పాల్గొ న్నారు.

## దుగినేపల్లిలో బాబును మళ్ళీ రప్పిద్దాం



తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దుగినేపల్లిలో సోమ వారం కదిరి టీడీపీ అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో బాబును మళ్ళీ గెలిపిద్దాం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ వైఎస్ఆర్సిపి పాలనలో రాష్ట్ర అభివృద్ధి కుంటు ప డడంతోపాటు, దాచు కోవడం దోచుకోవడం, ఇసుక, ల్యాండ్ మాఫియాలో పాలన సాగనంపి వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తు కు ఓటు వేసి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిని చేసు కుందామని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి, జియా వుల్లా,సుధాకర్ రెడ్డి, కాయల మహేష్ నాయుడు, సులేమాన్, చిన్నకోట్ల బాలకృష్ణ, అశోక్ రెడ్డి, రామచంద్రారెడ్డి, మదుకర్ రెడ్డి, రామ చంద్ర రెడ్డి, కృష్ణారెడ్డి, బావాజీ, బావ ఫక్రుద్దీన్, లక్ష్మీ నారాయణ, నాగేంద్ర, నరసిం హులు, మాబాషా, పీరుసాబ్, సిద్ధారెడ్డి, మోహన్ రెడ్డి, రాజశే ఖర్ రెడ్డి, రెడ్డెప్ప రెడ్డి, రహంతుల్లా, ఫయాజ్, కార్తీక్, బాలాజీ, షాజ హాన్, సాదిక్,కాలీల్, షారూఖ్, జయచంద్ర రెడ్డి, తది తరులు పాల్గొన్నారు.

## నేడు అమడగూరులో వైసిపి భారీ బహిరంగ సభ

### – హాజరుకానున్న ఎమ్మెల్యే దుద్దుకుంట

అమడగూరు, మేజర్ న్యూస్ : మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వ ర్యంలో నేడు ( బుధ వారం) భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ గుజ్జుల ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శివ శంకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి పొట్ట పురు షోత్తం రెడ్డి, వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి లు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు విలేకరుల సమావే శంలో మాట్లాడుతూ మండలంలో కనీవిని ఎరగని రీతిలో వైసిపి భారీ బహిరంగ సభను స్థానిక చౌడేశ్వరి కళ్యా ణ మండపం ఆవర ణంలో నిర్వహి స్తున్నట్లు వారు పేర్కొ న్నారు. మండలంలోని 10 గ్రామ పంచాయతీ నుంచి వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అభిమానులు, నాయ కులు, కార్యకర్తలు ఉదయం10 గంటలకు స్థానిక బస్టాండ్ ప్రాంతానికి చేరుకోవాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని అన్ని పుర వీధుల గుండా భారీ ర్యాలీ నిర్వ హించి చౌడేశ్వరి కళ్యా ణ మండపం ఆవర ణంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తా మన్నా రు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సత్య సాయి జిల్లా సాధకు డు, పేదల పెన్నిధి, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరవు తున్నారని తెలిపారు.

## ఎమ్మెల్యే తనయుడు కిషన్ రెడ్డి విస్తృతంగా ప్రచారం

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: మండల పరిధిలోని అల్లాపల్లి పంచాయ తీలో బాలప్ప గారిపల్లి, దాదిరెడ్డిపల్లి, చల్లవారిపల్లి, గౌరా పురం గ్రామాల్లో మంగ ళవారం ఎన్నికల ప్రచా రంలో భాగంగా, స్థానిక ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తనయుడు, దుద్దుకుంట కిషన్ రెడ్డి పాల్గొన్నారు. ఆయన, నాయకులు, కార్యక ర్తలతో కలిసి, ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాల గురించి వివరిస్తూ మే 13న జరిగే ఎన్నికల్లో, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి దుద్దుకుంట శ్రీధర్ రెడ్డిని అఖండ మెజా ర్టీతో గెలిపించాలని.. మరొకమారు జగన్మో హన్ రెడ్డిని ముఖ్య మంత్రిగా చేసుకోవా లని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ రాజు నాయుడు, జడ్పిటిసి దామోదర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు రామ సుబ్బారెడ్డి, లక్ష్మిరెడ్డి, ఆనంద్ రెడ్డి, సర్పంచ్ వెంకటరమణ, బోరు జనార్దన్ రెడ్డి, రత్నశేఖర్ రెడ్డి,తో పాటు నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.



## ఎన్నికల ప్రచారంలో బి.ఎస్ మక్బూల్ సతీమణి దిల్షాద్ పర్వీన్

కదిరి టౌన్, మేజర్ న్యూస్ : కదిరి వైఎస్ఆర్ కాంగ్రె స్ పార్టీ ఎమ్మెల్యే అభ్య ర్థి బి.ఎస్ మక్బూల్ ని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి బి.ఎస్ దిల్షాద్ పర్వీన్ ఓటర్లను కోరారు. మంగళవారం పట్టణంలోని 34 వ వార్డు లో కౌన్సిలర్, బొబ్బిలి రవి ఆధ్వ ర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహి ళా సాధికారత కోసం పనిచేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలు అన్ని రంగా లలో అభివృద్ధి చెందా లనే ఆకాంక్షను నెరవే రుస్తూ 50 శాతం రిజ ర్వేషన్ కల్పించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశయాలను నెరవేర్చాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆయన రెండవ సారి అధికారం చేపట్టేందుకు కృషి చేయాలన్నారు. ఇచ్చి న మాటకు కట్టుబడి 99 శాతం హామీలను నెరవేర్చిన జగనన్నకు అధికారం ఇవ్వకపోతే రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి అందే సంక్షేమం ఆగిపోవడంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. కావున



కదిరి ఎమ్మె ల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీ.ఎస్ మక్బూల్ తో పాటు హిందూపురం పార్ల మెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బోయ శాంతమ్మకి ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని ఓట ర్లను కోరారు. ఈ ప్రచా ర కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొమ్ము గంగా దేవీ, మాజీ చైర్మన్ ఫర్హాన ఫయాజ్, నాయకులు ,షాను,అబ్దుల్ హమీద్,సలామ్ బీడీ అదిల్, సనాఉల్లా, పరికి ఫైరోజ్,ఇర్ఫాన్, పాల్గొన్నారు.

## ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

పుట్టపర్తి మేజర్ న్యూస్: శ్రీ సత్య సాయి జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని సాధారణ ఎన్నికల పరిశీలకులు అన్భూక్ కుమార్,దీపక్ రామచంద్ర తివారి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో డిఆర్ఓ కొండయ్య తో కలిసి జిల్లాలో ఎన్నికల నిర్వహణపై చేపట్టిన చర్యలు ఇతర ఏర్పాట్ల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా వారు వేరువేరుగా మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అవసరమైన మేరకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. సకాలంలో ఆయా ఎన్నికల బృందాలు నివేదికలను సమర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే అభ్యర్థుల నామినేషన్ల స్వీకరణ , తిరస్కరణలు, అభ్యర్థుల ఉపసంహరణ ప్రక్రియకు సంబంధించిన విషయాలపై డిఆర్ఓ ద్వారా ఆరా తీశారు. జిల్లాలోని పార్లమెంటు మరియు ఆరు నియోజకవర్గాలలో ఉన్న ఓటర్ల వివరాలు , తుది ఓటరు జాబితా, భద్రత చర్యలు, రిసెప్షన్ కేంద్రాల ఏర్పాట్లు, వెబ్ కాస్టింగ్, ఎన్నికల విధులలో భాగంగా సిబ్బంది కేటాయింపు, శిక్షణ కార్యక్రమాలు, పోలింగ్ మరియు కౌంటింగ్ కేంద్రాలలో వసతి సౌకర్యాలు, ఫ్లయింగ్ స్క్వాడ్ ,మైక్రో అబ్జర్వర్ల ఏర్పాట్లు, వ్యయ పర్యవేక్షణ బృందాలు, కంట్రోల్ రూమ్ ఏర్పాటు, చెక్ పోస్ట్ ల వద్ద ఆయా బృందాల పనితీరు, ఓటర్ స్లిప్పుల పంపిణీ, సమస్యాత్మక





గ్రామాల వివరాలు, హోమ్ ఓటింగ్ చర్యలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. అనంతరం డిఆర్ఓ కొండయ్య మాట్లాడుతూ ఓటర్లు స్వేచ్ఛగా వచ్చి నిర్భయంగా వారి ఓటును వినియోగించేందుకు పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించామని, పోలీసు శాఖ సహకారాలతో భద్రత చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఎన్నికల కోడ్ ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు సాధారణ పరిశీలకులు వివరించారు. ఈ సమావేశంలో అబ్జర్వర్ల నోడల్ అధికారి వెంకట నారాయణ, అబ్జర్వర్ల లైజెనింగ్ అధికారులు వై.వి సుబ్బారావు, చంద్రశేఖర్ రెడ్డి, వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారి శివారెడ్డి పాల్గొన్నారు.

## నల్లచెరువులో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట ప్రచారం

### – గజమాలతో ఘన స్వాగతం పలికిన టిడిపి నాయకులు

కదిరి, మేజర్ న్యూస్: కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ నల్లచెరువు మేజర్ పంచాయతీలో ప్రచార కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. నల్లచెరువు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట చేరుకోగానే టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులు క్రేన్ తో యజమాలవేసి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపిం చాలని అభ్యర్థించారు. కందికుంట రాక సందర్భంగా మహిళలు హారతు లతో ఘన స్వాగతం పలికారు. నాయకులు కార్యకర్తలు ప్రజలు ఆయనకు బ్రహ్మరథం పట్టారు. ప్రచార కార్యక్రమం జోరుగా ఉషారుగా కొనసా గింది. కార్య క్రమంలో మాజీ ఎంపీపీ తాటిచెర్ల మహబూబ్ సాబ్, మాజీ జెడ్పిటిసి అబ్దుల్ ఖాదర్, బిజెపి దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి తలుపుల గంగాధర్, మండల కన్వీనర్ రాజశేఖర్, మాజీ ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీ టీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.



## టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఎన్నికల ప్రచారం



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుట్టపర్తి మున్సిపాలిటీలోని 10 వ వార్డులో కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మంగళవారం ఈ కార్యక్రమానికి పుట్టపర్తి యువ నాయకులు రామ్ లక్ష్మణులు హాజరయ్యారు. ముందుగా గోకులంలోని ప్రధాన రహదారిలో ఉన్న రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆ వార్డులో ఇంటింటికి తిరుగుతూ టిడిపి మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికలలో కూటమి టిడిపి పార్టీ సైకిల్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పదో వార్డు కౌన్సిలర్ రమణమ్మ, ప్రభాకర్, రాజశేఖర్, మాజీ మున్సిపల్ చైర్మన్ పిసి గంగన్న, టిడిపి మైనార్టీ విభాగం నాయకుడు మహమ్మద్ రఫీ, మాజీ పుడా చైర్మన్ కడియాల సుధాకర్, టిడిపి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి తదితర టిడిపి, జనసేన నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## వైసీపీలోకి 20 కుటుంబాలు చేరిక

పెద్దవడుగూరు మేజర్ న్యూస్ : పామిడి, మండలంలోని గజరాంపల్లి గ్రామానికి చెందిన 20 కుటుంబాలు గుంతకల్లు శాసనసభ్యులు వై వెంకటరామరెడ్డి సమక్షంలో వైసీపీ గూటికి చేరాయి. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే వైవీఆర్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. గజరాంపల్లి టీడీపీ ఎంపీటీసీ భర్త దివాకర్ తో పాటు మరో 20 కుటుంబాలు వైసీపీలోకి చేరడంతో వైసీపీ మరింత పుంజుకుందన్నారు. ఈ కార్యక్ర మంలో గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, వీరశేఖర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్న ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్

## – బ్రహ్మరథం పడుతున్న నియోజకవర్గ ప్రజలు..



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో సంక్షేమాభివృద్దే లక్ష్యంగా పాలనను కొనసా గిస్తున్న సీఎం జగనన్న నిరుపేదల కోసం విడు దల చేసిన మేనిఫెస్టోను చూసి రాష్ట్ర ప్రజలు మమ్మల్ని మరింతగా ఆదరిస్తూ హారతులు పట్టి పూలమాలలు వేసి స్వాగతిస్తూ మాకు బ్రహ్మరథం పడుతు న్నారని కదిరి వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బిఎ స్ మక్బూల్ పేర్కొ న్నారు. మంగళవారం నల్లచెరువు మండల పరిధిలోని తలమ ర్లవాండ్లపల్లి, తవలం మర్రి, పంతుల చెరువు గ్రామ పంచాయతీలలో స్థానిక నాయకుల ఆధ్వర్యంలో నిర్వ హించిన గడపగడపకు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహి ళలకు అధిక ప్రాధాన్య తనిస్తూ సీఎం జగనన్న విడుదల చేసిన మేని ఫెస్టోను చూసిన ప్రతి ఒక్కరూ మాకు బ్రహ్మ రథం పడుతున్నా రన్నారు. నిరుపేదలకు మంచి చేయాలనే ఆలోచనతో ఇచ్చిన హామీలను నిలబె ట్టుకునే జగనన్నకు, మేనిఫెస్టోని మాయం చేసే చంద్రబాబుకు మధ్య వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తు న్నారన్నారు. కదిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకునే అవ కాశం నాకు కల్పించ డానికి కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికీ రుణపడి ఉంటానన్నారు. అధికార దాహంతో ఎలా గైనా గెలవాలని అధర్మ యుద్ధం చేస్తున్న వారి ని ప్రజలే ఛీకొడుతారని తెలిపారు. అమలుకు ఏమాత్రం సాధ్యం కాని కూటమి సభ్యులు విడుదల చేసిన మేనిఫెస్టోను చూసి ప్రజలు నవ్వు కుంటున్నారు. సూపర్ సిక్స్ తో మొదలైన మేనిఫెస్టో సూపర్ 24కు చేర్చి మరోసారి ప్రజలను మోసం చేయ డానికి రాష్ట్ర బడ్జెట్ పై కనీస అవగాహన లేకుండా అధికార దాహంతో అన్నీ ఉచితాలంటూ మభ్యపె డుతున్నారని ఆరో పించారు. ఈ కార్య క్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల వెంకటరమణ, లీగల్ సెల్ జోనల్ ఇన్చార్జ్ లోకేశ్వర్ రెడ్డి, మాజీ టెంపుల్ చైర్మన్ గోపాలకృష్ణ, జడ్పిటిసి అనితవిశ్వనాథరెడ్డి, సీనియర్ నేత కురు కురు నిరంజన్ రెడ్డి, ఎంపీటీసీలు కొనపల్లి రమణా రెడ్డి, భాస్కర్ రెడ్డి, సుమియా రఫీ, లక్ష్మి రామంజి, సర్పంచులు సంఘం అధ్యక్షుడు దాసరి శ్రీనాథ్ రెడ్డి, రమణా రెడ్డి, యూసుఫ్ ఖాన్, హైటెక్ రమణ, సమీవుల్లా, రాష్ట్ర సేవా దల్ కార్యదర్శి మెండం రవికుమార్ రెడ్డి, మంజునాథ్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగ భూషణ, సింగల్ విండో ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, డైరక్టర్ అది మూర్తి, సీనియర్ నాయకులు కల్లిపల్లి శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, మాధవ్ రెడ్డి, కల్లిపల్లి బాలాజీ, లక్ష్మిపతి యాదవ్, శ్రీకంట రెడ్డి, సోమి రెడ్డి, ఆనంద్ రెడ్డి, మనికంఠ, మైనార్టీ నాయకులు నవాజ్ ఖాన్, లోటరి మౌలాలి, నజీర్, కరీం, మ న్సూర్, కృష్ణా రెడ్డి, దొడ్డప్ప, ముక్కు రామాంజి, సోము రెడ్డి, పోలీస్ చిన్న రెడ్డప్ప, అల్లుగుడు హరి, ఉంట్ల యుగంధర్ రెడ్డి, అంజి, నూర్ ఖాన్, ఆఫ్రిడ్, యాసిన్, శాను, సంసిదీన్, ఇలియాజ్, ఉమ్మార్ ఖాన్, రఫీ పాల్గొన్నారు.


జనం కోసమే

సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.

ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్

ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116


# రాజకీయంలో దౌర్జన్యం చేస్తే సహించను

## – పోలీసులు ఏకపక్షంగా వ్యవహరించవద్దంటూ హితవు



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** పామిడి, రాజకీయంలో దౌర్జన్యం చేస్తే సహించేది లేదని, ప్రజల జోలికి వస్తే తాటతీస్తానని మాజీ మంత్రి, గుంతకల్లు నియోజకవర్గ అసెంబ్లీ ఎన్డీయే కూటమి అభ్యర్థి గుమ్మనూరు జయరాం వైసీపీ అభ్యర్థి వై వెంకటరామరెడ్డిపై చిట పటలాడారు. పట్టణంలోని ఎద్దులపల్లిరోడ్డులో గల ఓ ఫంక్షన్ హాలులో మంగళవారం ఏర్పాటు చేసిన భగీరథ ఉప్పర(సగర) ఆత్మీయ సమావేశానికి టీడీపీ జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, డాక్టర్స్ సెల్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు...ఎమ్మెల్యే కుర్చీ కోసం నువ్వు నేను ఎనీ టైం ఫేస్ టు ఫేస్ చూసుకుందాం.. ఈ పోరాటంలో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తే తాటతీస్తానంటూ మండిపడ్డారు. నేను రెచ్చగొడితే లా అండ్ ఆర్డర్ కూడా తట్టుకోలేదన్నారు. భయపడితే భయపెడతా రని, ఎదురు తిరిగితే తోక ముడుస్తారన్నారు. టీడీపీ బడుగు, బలహీన వర్గాల పార్టీ అన్నారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలపై దౌర్జన్యాలకు పాల్పడితే తగ్గేదే లేదన్నారు. బంధించి చితకబాదితే జంతువులకే రోషం వస్తుందని అలాంటి మా బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీలకు రాకుండాపోతుందా..? అని ప్రశ్నించారు. మ ఎల్లును ముల్లుతోనే తీస్తా.. వజ్రాన్ని వజ్రంతోనే కోస్తానన్నారు. సగర కులస్తులకు రాజకీయంగా ముందుకు తీసుకువెళ్తానని భరోసా కల్పించారు. పామిడి పట్టణం లో భగీరథ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పోలీసులు ఏకపక్షం గా వ్యవహరిస్తే భవిష్యత్తులో ఇబ్బందులకు గురవుతారని హితువు పలికారు. ఇలాంటి వారికి ఓటు రూపంలో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కా ర్యక్రమంలో మాజీ జడ్పీటీసీ దాసరి లక్ష్మీకాంతమ్మ, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, గుత్తి మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ ప్రభార్ చౌదరి, మున్సి పల్ మాజీ చైర్మన్ గౌస్పిరా, మాజీ ఎంపీటీసీలు జింకల సంజీవకుమార్, నల్లబో తుల శ్రీనివాసులు, టీడీపీ మండల కన్వీనర్ ముసలిరెడ్డి, పట్టణ అధ్యక్షులు బొమ్మా మోహన్ కృష్ణ, టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## నాటుసారా స్థావరాలపై పోలీసుల దాడులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లాలోని గుంతకల్లు, కర్నూలు జిల్లా పత్తికొండ సెబ్ స్టేషన్ల పరిధిలో సంయుక్త దాడులు నిర్వహించారు. ఇరు జిల్లాల ఎస్పీల ఆదేశాలతో భారీ ఎత్తున కొనసాగిన జాయింట్ రైడ్స్ లో 2,900 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం... 70 లీటర్ల నాటు సారా స్వాధీనం... మొత్తం 4 కేసుల నమోదు చేశారు. అనంతపురం, కర్నూలు జిల్లాల సరిహద్దు అటవీ ప్రాంతంలో ఇరు జిల్లాల సెబ్ విభాగం పోలీసులు ఈరోజు జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. గుంతకల్లు, పత్తికొండ సెబ్ స్టేషన్ల పరిధిలోని గుండాల తాండా, మొలకలపెంట తాండాల పరిసర ప్రాంతాలలో , మద్దికెర శివార్లలో నాటు సారా స్థావరాల కోసం జల్లెడ పటారు. నాటుసారా స్థావరాలపై రైడ్ చేసి 2,900 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం చేసి 70 లీటర్ల నాటు సారా స్వాధీనం చేసుకు న్నారు. ఇరు జిల్లాల సెబ్ అధికారులు మొత్తం 4 కేసులు నమోదు చేశారు. ఈ సంయుక్తదాడుల్లో గుంతకల్లు, పత్తికొండ సెబ్ సి.ఐ లు పురుషోత్తం, స్వర్ణలత, పత్తికొండ సెబ్ ఎస్సై కార్తీక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వైసిపి రాష్ట్ర విముక్తికి ఓటు ఆయుధంతో ప్రజలు సిద్ధంగా ఉన్నారు

## – ఎమ్మెల్యే అభ్యర్థి సత్య కుమార్ యాదవ్

ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : అవినీతి అరాచక పాలనతో రాష్ట్రాన్ని పీడిస్తున్న వైకాపా పీడనం తొలగించుకొనడానికి ఓటు అనే ఆయుధంతో ప్రజల సిద్ధంగా ఉన్నారని ధర్మవరం నియోజకవర్గ బిజెపి అభ్యర్థి సూర్య కుమార్ యాదవ్ మంగళవారం మండల పరిధిలోని ఉప్పలపాడు గ్రామంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. వైకాపా లనలో విసిగిపోయిన ప్రజలు తాము తిరస్కరణకు గురి అవుతామని గ్రహించిన వైకాపా సరికొత్త కుయుక్తులకు ప్రణాళికలు రచించింది అన్నారు. తమ మిత్ర పక్షమైన జనసేన పార్టీ కి కేటాయించిన గ్లాస్ గుర్తును వారు పోటీలో లేని స్థానాలలో స్వతం త్ర అభ్యర్థులకు కేటాయింపజేసి తమ ఓట్లను దారి మళ్ళించడానికి ప్రయత్ని స్తున్నారన్నారు. ఇటు వంటి కుయుక్తులను ప్రజలు గుర్తిస్తున్నా రన్నారు. తాము చేపట్టిన పర్యటనలో ప్రజలు వైకాపాలకుల నుండి ఎదుర్కొన్న ఇబ్బందులను సమ స్యలను దౌర్జన్యాలను తమ దృష్టికి తెచ్చా రన్నారు. గత ఐదు సంవత్సరాల పైకాపా లనలో ఎటువంటి మౌలిక వసతులు కల్పించలేదని ప్రజలు ఆగ్రహంగా ఉన్నారన్నారు. అధికార పక్ష నాయకులు మండల కేంద్రంలో స్మశానాని సైతం కబ్జా చేశారని తమ దృష్టికి తెచ్చా రన్నారు. మౌలిక వసతులు కల్పన పై చర్యలు చేపట్టక పోగా అర్హులైన వృద్ధుల పింఛన్లను తొలగించి వేధిస్తు న్నట్లు తమ దృష్టికి తెచ్చారన్నారు. వీరి అరాచకాలు, దౌర్జ న్యాలకు విచికిపోయిన ప్రజలు 13న తమ ఓటు అనే ఆయు ధంతో బుద్ధి చెప్పడానికి సిద్ధమయ్యా రన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిన్నకోట్ల, భూదానం పల్లి, కొడ వండ్లపల్లి, పిసిరేవు, ఉప్పలపాడు, రాళ్ల అనంతపురం, గుంజేపల్లి, ముక్తాపు రం తదితర పంచాయతీలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి ప్రజల నుండి అనూష స్పందన లభించింది. చిన్నకోటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారానికి కాపు రామ చంద్రారెడ్డి హాజర య్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, ధర్మవరం నియోజకవర్గ సామాజికవేత్త గడ్డం రాజగోపాల్, బిజెపి మండల కన్వీనర్ సోమల ప్రకాష్ నాయుడు, టిడిపి మండల కన్వీనర్ కరణం ప్రభాకర్, జనసేన నాయకులు జయచంద్ర, మనో హర్, తుమ్మల సూరి, తుమ్మల నాయుడు, చిన్నకోట్ల రాజు, మండల ఉపాధ్యక్షులు సూర్యశేఖర రాజు, కనుమ చంద్ర, పాల్గొన్నారు.



# పేదల అభ్యున్నతికి జగనన్నను ముఖ్యమంత్రిని చేద్దాం

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** బడుగు బలహీన వర్గాల పేదల అభ్యున్నతికి జగనన్నను ముఖ్యమంత్రిని చేసుకుందామంటూ వైయస్సార్ పార్టీ నాయకులు ఓటర్లను కోరారు. మంగళవారం పట్టణంలోని మేజర్ పంచాయతీలోని 11వ రోజు మారుతి నగర్ నందు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విడుదల చేసిన మేనిఫెస్టో పేద ప్రజలకు వివరిస్తూ అభ్యున్నతికి మరింత సంక్షేమానికి చేకూరా విధంగా ఉందన్నారు, 2019లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారన్నారు, అదే బాటలో 2024 లో మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని జగనన్న నెరవేరుస్తారు పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కే.వీ. ఉషశ్రీ చరణ్, ఎంపీ అభ్యర్థి శాంతమ్మ భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రతి ఒక్కరు వివరిస్తూ, ప్రతి ఒక్కరితోనూ ఓటు అభ్యర్థిస్తున్న వైసిపి నేత రమాకాంత్ రెడ్డి, మేజర్ పంచాయతీ సర్పంచ్ గంగాదేవి నరసింహమూర్తి, మండల వైస్ ఎంపీపీ వెంకటనారాయణ రెడ్డి, శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కంబాలప్ప, మండల జెసిఎస్ కన్వీనర్ షేక్ ఇమామ్ వలి, ఈ ప్రచార భాగంలో వైసిపి సీనియర్ నాయకులు యల్లారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, టాక్టర్ శ్రీరాములు,



వడ్డే అంజి, గుడిపల్లి కళ్యాణ్, చాలకూరు జగదీష్, లాలేపల్లి రవీంద్రారెడ్డి, డీలర్ బాబు, మనతూరి ఆదిమూర్తి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసింహమూర్తి, సచివాలయ కన్వీనర్ కృష్ణారెడ్డి, పోలేపల్లి హనుమంతు, వార్డ్ మెంబర్ నరసింహులు, కలర్ ఫ్యాక్టరీ సీనప్ప, గోవిందమ్మ గారి శ్రీనివాసులు, మారుతి నగర్ కృష్ణారెడ్డి, గాజుల సంజీవ రాయుడు, వడ్డే నారాయణ, చౌడిరెడ్డి, బాబావలి, పృద్వి,వడ్డె మారుతి, వైసిపి కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే కేతిరెడ్డి బెదిరింపుల పర్వం

**-ప్రచారంలో టిడిపి నాయకుడు భీమనేని ప్రసాద్ నాయుడు**

**ధర్మవరం మేజర్ న్యూస్.** ఓటమి భయం పట్టుకొని కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి బెదిరింపుల పర్వానికి దిగుతున్నారని 25 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ భీమినేని ప్రసాద్ నాయుడు పేర్కొన్నారు. మంగళవారం భారీ ఎత్తున టిడిపి శ్రేణులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో ప్రజలను భారీ స్పందన లభించడం పట్ల టిడిపి సైన్యంలో నూతన ఉత్సాహం వెల్లువిరుస్తోంది. పరిటాల శ్రీరామ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో భాగంగా భీమిలి ప్రసాద్ నాయుడు మాట్లాడుతూ ప్రతి ఓటర్ ని కలిసి సూపర్ సిక్స్ పథకాల గురించి చంద్రబాబు నాయుడు అధికారం మీకు వస్తే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమన్నారు. ధర్మవరం నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థన సత్య కుమార్ గారిని గెలిపించుకుంటే కేంద్రం నుంచి అత్యధికంగా నిధులు తీసుకున్న వచ్చి వ్యవసాయము చేనేత అన్ని వర్గాలకి మంచి జరుగుతుందని అదేవిధంగా మన నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. ఎమ్మెల్యే కేతిరెడ్డికి ఓటమి భయం పట్టుకొని టిడిపిలోకి చేరుతున్న వారిని భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.



ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ ఎస్టీ బీసీలను వారి అనుచరులు పిలిపించుకొని మీరు మాకు ఓటు వేసే పరిస్థితి లేదు కనుక ఎన్నికల రోజు ఎదురు పోయిన ఊరు దాటి వెళ్లి ఎన్నికల అనంతరం తిరిగి రావాలని ఉకుంజారి తెలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పరిటాల అభిమానులు క్లస్టర్ ఇన్చార్యులు యూనిట్ ఇన్చార్జులు బిఎల్ఏలు పాల్గొన్నారు.

# బోడె రామచంద్ర యాదవ్‌పై వైసీపీ మూకల దాడికి ఖండన

**-బిసివై పార్టీ రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి గౌని ప్రతాప్ రెడ్డి**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** 29వ తేదీన చిత్తూరు జిల్లా పుంగనూరు నియోజకవర్గం సదుం మండలంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భారత చైతన్య యువజన పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పై వైసీపీ మూకల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీవై పార్టీ రాయదుర్గం అభ్యర్థి గౌని ప్రతాపరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన



మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీసీవై పార్టీ అధ్యక్షులు బోడె రామచంద్ర యాదవ్ పై పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు రాళ్ల దాడి చేయడం, హత్యాయత్నానికి పాల్పడడం పిరికిపందచర్యగా అభివర్ణించారు. బీసీవై పార్టీకి చెందిన ఆటోల పై రాళ్ల వర్షం కురిపిస్తూ అనంతరం ఆటోలను తగలబెట్టడంతోపాటు ఆడవారు అని కూడా చూడకుండా కిలోమీటర్ల కొలది వారిని పరిగెత్తించి కొట్టడం దారుణమైన చర్య అన్నారు. వై కేటగిరి భద్రత కలిగిన బోడె రామచంద్ర యాదవ్ పై దాడికి ప్రయత్నించడమే కాకుండా ఆయన సదుం పోలీస్ స్టేషన్కు వెళ్లి ఫిర్యాదు చేస్తుండగానే పోలీస్ స్టేషన్ బయటనే వైసిపి మూకలు ఆయనపై దాడి చేయడానికి ప్రయత్నించడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అహంకారానికి ఇది ప్రతీక అన్నారు. ఇంతటి అరాచకానికి తెరలేపిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మరియు లోకసభ అభ్యర్థి నితిన్ రెడ్డి సభ్యత్వాలపై అనర్హత వేటు వేసేలా నిర్ణయం తీసుకోవాలని ఎన్నికల కమిషన్ను కోరుతున్నాం. ఇది కచ్చితంగా వైసీపీ నాయకుల పిరికిపంద చర్య అని, తాము ఎన్నికల్లో ఓటమి ఫాలో అవుతాం అన్న ఉద్దేశంతో ఈ విధంగా ఇతర పార్టీ నాయకుల పై భౌతికదాడుల కు పడుతున్నారన్నారు. కావున బిసివై పార్టీ అధ్యక్షులపై పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేయడంతో పాటు దాడికి ప్రేరేపించిన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు.

# ఆధార్ లింక్ అయిన అకౌంటుకు పింఛన్ పంపిణీ

**- ఎంపీడీవో**

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** పేదలకు సంబంధించి వృద్ధాప్య, వికలాంగ, వితంతువులకు ప్రతినెలా అందించే పింఛన్ సొమ్మును మే నెలలకు సంబంధించి ఆధారకు లింక్ అయిన బ్యాంక్ అకౌంట్‌లో మే ఒకటవ తేదీ జమ అవుతుందని అనివార్య కారణాలవల్ల అలా జమ కాని వారికి, వికలాంగులకు మంచానికే పరిమితమైనటువంటి వృద్ధులందరికీ ఇంటి వద్దకే వచ్చి పింఛన్ పంపిణీ చేస్తామని కుందుర్పి ఎంపీడీవో చంద్రశేఖర్ తెలిపారు. పింఛన్ పంపిణీ పై అవగాహన కల్పించేందుకు మంగళవారం ఉదయం సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.



# బాట సుంకలమ్మను దర్శించుకున్న ఈశ్వర్

**గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం తనయుడు గుమ్మనూరు ఈశ్వర్ ప్రచారంలో భాగంగా పులుగుంటపల్లి మల్లి కార్జున ఆహ్వానం మేరకు గుత్తి పట్టణం, బాట సుంకలమ్మ అవ్వ దేవస్థానము నందు దేవరకు హాజర య్యారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపి కార్యకర్తలు మరియు తదితర టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



**భవిష్యత్తు బాగుండాలంటే బాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలి**

గుంతకల్లు పట్టణంలోని రైల్వే డీజిల్ షెడ్ నందు గుమ్మనూరు ఈశ్వర్ ప్రచారం చేశారు. తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే మనకు చాలా రకాలుగా లాభాలు, ఉపయోగాలు ఉన్నాయి అని చెబుతూ, భవిష్యత్తు బాగుండాలి అంటే బాబు మళ్లీ ముఖ్యమంత్రి కావాలంటూ, బాబు ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపి కార్యకర్తలు మరియు తదితర టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నరసాపురం గ్రామంలో టీడీపి ప్రచారం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** టిడిపి, బిజెపి, జనసేన ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయ రాం ఆదేశాల మేరకు మండలంలోని నరసాపురం గ్రామంలో గుమ్మనూరు శ్రీనివాసులు నరసాపురం గ్రామ సర్పంచ్ వరలక్ష్మి బాయ్ తో కలిసి



ప్రతి ఇంటికి వెళ్లి విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా గుమ్మనూరు సీనప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో రైతన్నలకు మేలు జరగాలంటే చంద్రబాబుని గెలిపించుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. గుంతకల్లు నియోజకవర్గం కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి గుమ్మనూరు జయరాం ని పార్లమెంటు అభ్యర్థి అంబిక లక్ష్మీనారాయణకి ప్రతి ఒక్కరు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన రైతన్నలను కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గుమ్మనూరు వెంకటేష్, మాజీ జెడ్పిటిసి బండారు రామాంజనేయులి, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి అభ్యర్థి విజయం కోసం ముమ్మర ప్రచారం

**ధర్మవరం మేజర్ న్యూస్.** ఎన్ డి ఏ ఉమ్మడి బిజెపి అసెంబ్లీ అభ్యర్థి సత్య కుమార్ యాదవ్ గెలిపించాలని పట్టణంలోని 37 వ వార్డులో టిడిపి బిజెపి నాయకులు విస్తృత ప్రచారం నిర్వహించారు. అవార్డు టిడిపి నాయకులు కొత్తపేట ఆది కొత్తపేట రవి,



జింక చంద్ర తో పాటు పలువురు నాయకులు కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి ఓటర్లను అభ్యర్థించారు. ధర్మవరం అభివృద్ధి కావాలన్నా, శాంతి భద్రతలు బాగుండాలన్న సత్య కుమార్ కమలం గుర్తుకు, టిడిపి ఎంపీ అభ్యర్థి సైకిల్ గుర్తుకు ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని వారు ఓటర్లను అభ్యర్థించారు. కొత్తపేట ఆది మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో ధర్మవరం నియోజకవర్గం కబ్జాలు దోపిడీలు దౌర్జన్యాలు అవినీతికి కేరాఫ్ గా మారిందన్నారు. వీటన్నిటికీ అడ్డుకట్టు వేయాలంటే కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారం రావడంతోనే సాధ్యమవుతుందన్నారు.

# టీజీ వెంకటేష్ ఆశీర్వాదం తీసుకున్న చిందనూరు నాగరాజు

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** కర్నూల్ పట్టణం నందు ఆర్యవైశ్య పెద్దలు మాజీ మంత్రివర్యులు రాజ్యసభ సభ్యులు అయిన టీజీ వెంకటేష్ ని రాయదుర్గం నియోజకవర్గం బీఎస్పీ పార్టీ అభ్యర్థి చిందనూరు నాగరాజు మర్యదపూర్వకంగా కలవడం జరిగినది. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్‌కి పూలమాల, శాలువాతో సత్కరించడం జరిగింది. తదనంతరం టీజీ వెంకటేష్ మాట్లాడుతూ మన ఆర్యవైశ్యుల తరఫున రాయదుర్గం నియోజకవర్గం నందు బహుజన సమాజ్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్నందుకు మా ఆర్యవైశ్యులు తరఫున నీకు ప్రత్యేక కృతజ్ఞతలు



అభినందనములు తెలియజేస్తున్నామన్నారు. అదేవిధంగా ఈ అసెంబ్లీ ఎన్నిక ప్రచారంలో భాగంగా రాయదుర్గం పట్టణమునందు నియోజకవర్గంలో మన ఆర్యవైశ్యులు అందరూ సహాయ సహకారాలు మరియు నాకు ప్రత్యేకంగా నీకు సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చిందనూరు నాగరాజు టీ.జీ వెంకటేష్ ను ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియపరిచారు.

# పేదరికం నిర్మూలన కోసమే సూపర్ సిక్స్ పథకాలు



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్ :** గుమ్మగట్ట మండలం కలుగోడు, వెంకంపల్లి గ్రామాలలో స్థానిక సర్పంచ్ కవిత, ఎంపిటిసి మారక్క, పార్టీ శ్రేణులతో కలిసి మెట్టు గోవిందరెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డిని పూలదండలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామంలో తిరుగుతూ ప్రభుత్వం పంపిణీ చేస్తూన్న పథకాలు ఒక్కొక్కరికి వివరిస్తూ మీ అమూల్యమైన ఓటును ఫ్యాను గుర్తుపై వేసి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి , అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ శంకర్ నారాయణ గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ అమ్మ ఒడి, వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత, కాపు నేస్తం లాంటి అనేక సంక్షేమ పథకాలు అందాలన్న సీఎంగా వైయస్ జగన్ మోహన్ రెడ్డిని గెలిపించాలన్నారు. మేనిఫెస్టో ను ఓ పవిత్ర గ్రందంగా భావించి హామీలు అమలు చేసిన చరిత్ర ఉన్న ఏకైక పార్టీ వైఎస్ఆర్ సీపీనే అన్నారు. అమలు చేయదగ్గ పథకాలను మాత్రమే జగనన్న చెప్పారని, చెప్పాడంటే తప్పకుండా చేసి చూపిస్తారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గౌని లక్ష్మీకాంతరెడ్డి, కాంట్రాక్టర్ సత్తిరెడ్డి, బేలోడు సర్పంచ్ ఉమేష్ రెడ్డి, కె లక్ష్మి కాంత్ రెడ్డి మాజీ జెడ్పిటిసి వ న్నప్ప ఎంపిటిసి మారెక్క, వెంకటేశులు ,మండల ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలుపెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 24వ వార్డు లో వైసిపి నాయకులు జోరుగా ఎన్నికల ప్రచారం



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** కదిరి పట్టణంలోని 24వ వార్డులో వైసీపీ మైనారిటీ నాయకులు సమీర్ ఖాన్, బాబ్ జాన్ ఆధ్వర్యంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.యస్. మక్బూల్, ఎంపి అభ్యర్థి బోయ శాంత మ్మ మద్దతుగా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇంటికి వెళ్లి ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి, వేయించి గెలిపిం చాలని ప్రజలను నాయకులు అభ్యర్థిం చారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇలాగే ప్రజలకు అందాలంటే మరోసారి వైసీపీని గెలిపించాలని వారు తెలిపారు. ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ ఐదేళ్ల పాలనా కాలంలో అమలు చేయడం జరిగిందని వివరించారు. ప్రతి కుటుంబం లబ్ధి పొందడం జరిగిందని, మీకు మంచి చేసి ఉంటే ఆదరించండి అని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపును వారు ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సనాఉ ల్లా, షకీర్, జుబైర్, ఇబ్రహీం, బాబా నాసిర్, ఇమ్రాన్, నూరి, తాజుద్దీన్ బాషా, మహబాషా, ఇంతి యాజ్, జాకీర్, హురేర్, నూరి, సమిల్లా, జభిల్లా తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి ఓటేయండి.. టిడిపిని గెలిపించండి..

-ప్రజల కష్టాలు తెలిసిన నేత కందికుంట



**తనకల్లు, మేజర్ న్యూస్ :** రాష్ట్ర భవిష్యత్తు ప్రజల చేతుల్లోనే ఉం దని నిరుపేదలు జగ నన్న నమ్మి ఓటేసినం దుకు నట్టేట ముం చారని ఆంధ్ర రాష్ట్రాన్ని అప్పులపాలు చేసి అభివృద్ధిని భూస్థా పితం చేశారని, వైఎస్ ఆర్సిపి సర్కార్లను గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో జరిగిన అభివృద్ధిని చూసి ప్రజలు ఓటేయాలని ప్రజలు ఆర్థిక స్థితిగ తులు మారాలంటే తిరిగి టిడిపిని గెలిపిం చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఈశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి లు పేర్కొ న్నారు. మంగళవారం టి. సదుం గ్రామ పంచాయతీ లోని యర్ర చెరువుపల్లి, సున్నంపల్లి లలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రతి ఇంటికి కరపత్రాలు పంచుతూ ఈనెల 13న జరిగే ఎన్నికలలో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట ర్లను కోరారు. ఈ కార్య క్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, మహి ళలు పాల్గొన్నారు.

## ఈర లక్కప్పను అత్యధిక మెజారిటీతో గెలిపించండి

**అగళి మేజర్ న్యూస్:** మడకశిర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఈరలక్కప్పను గెలిపించాలని మంగళవారం మడకశిర అసెంబ్లీ ఇంచార్జ్ అనంతరాజు ప్రజలను కోరారు. మండల పరిధిలోని హెచ్.డి. హళ్లి, గాయత్రీ కాలనీ, సుగాలి తాండ, ఇరిగేపల్లి గ్రామాలలో వైయస్సార్ పార్టీ మహిళా కార్యకర్తలతో కలసి అనంతరాజు గడప గడపకు వెళ్లి సీఎం జగన్ విడుదల చేసిన వైసీపీ మెను పేస్టోని ప్రజలకు వివరించారు. హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను మడకశిర ఎమ్మెల్యే అభ్యర్థి ఈర లక్కప్పను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని హెచ్ డి హళ్లి పంచాయతీ పరిధిలో ప్రచారం చేశారు. పేదలు మరింత అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి మరోసారి సీఎం కావాలన్నారు. టిడిపి చెప్పే అబద్ధపు హామీలను నమ్మి మోసపోవద్దని,ప్రజలకు సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ ఇన్చార్జ్ రొల్ల జడ్పిటిసి అనంతరాజు, సర్పంచ్ రామకృష్ణప్ప కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్, బీసీ విభాగం జిల్లా ఉపాధ్యక్షులు మహేంద్ర, ఎంపీపీ రేణుక కామరాజు, వైస్ ఎంపీపీ గాయత్రి హేమంత్ రాజు కోఆప్షన్ నజీర్ సాబ్ బోజే గౌడ, బొజ్జప్ప, లలితమ్మ,రొల్ల కన్వీనర్ నరసింహారెడ్డి, సర్పంచ్ నరసమ్మ మధు, వైకాపా నాయకులు నాగరాజు, లింగరాజు, గోవిందప్ప సీకే నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బ్యాంకు అకౌంట్లకు వృద్ధాప్య పింఛన్ల నగదు జమ

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** మండలంలో వివిధ రకాల పెన్షన్లు పొందుతున్న లబ్ధిదారుల అకౌంట్లకు నేరుగా మే 1వ తేదీన (డీబీటీ) విధానంలో నగదు జమ చేయనున్నట్లు ఎంపీడీఓ రామ్ కుమార్ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ ఆధార్ తో బ్యాంకు ఖాతాలు లింక్ అయిన లబ్ధిదారుల అకౌంటులకు డీబీటీ విధానంలో పింఛన్ నగదు జమవుతుందన్నారు. సచివాలయం వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని వెల్లడించారు. బ్యాంకు ఖాతాలు లేనివారు ఆధార్ లింక్ కాని వారికి సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దకొచ్చి పింఛన్ పంపిణీ చేస్తారని వివరించారు. పింఛన్ల పంపిణీ పర్యవేక్షణకు మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో మండల వ్యాప్తంగా 5870మందికి గాను రూ. 1. 76. 10000లు నగదు మంజూరైనట్లు తెలిపారు. వీటిలో డోర్ టూ డోర్ కింద 1860మందికి రూ. 55. 63. 500లు, డీబీటీ విధానంలో మందికి రూ. 1,76. 10000లు విడుదలైనట్లు తెలిపారు. కావున పించను దారులు ఎవ్వరూ ఎలాంటి ఆందోళన చెందవద్దని సూచించారు. అందరూ లబ్ధిదారులకు పై విషయము సచివాలయం సిబ్బంది ద్వారా సమాచారము ఇవ్వబడును కావున పించను లబ్ధిదారులు ఎవరు కూడా మే ఒకటో తేదీన సచివాలయం దగ్గరకు రావాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

## బీసీవైపి వ్యవస్థాపక అధ్యక్షునిపై... మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరుల దాడి దుర్మార్గం

-భారత చైతన్య యువజన పార్టీ ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి బెస్త పవన్ కుమార్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అధికార వైకాపా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగ్రామం సదుం మండలం యాత్రాతివారి పల్లెలో సార్వత్రిక ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా వెళ్లిన భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రామచంద్ర యాదవ్, ఆ పార్టీ శ్రేణులపై మంత్రి అనుచరులు దుర్మార్గంగా దాడి చేయడం అనాగరిక చర్యగా బీసీవైపి ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి బెస్త పవన్ కుమార్ విమర్శించారు. మంగళవారం బెస్త పవన్ కుమార్ విలేకరులతో మాట్లాడుతూ పుంగనూరు నియోజకవర్గంలో భారత చైతన్య యువజన పార్టీ వ్యవస్థాపకుడు రామచంద్ర యాదవ్, ఆ పార్టీ శ్రేణులపై మంత్రి పెద్దిరెడ్డి అనయూయులు చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. మంత్రి పెద్దిరెడ్డి తన నియోజకవర్గంలో ఓటమి భయంతోనే ఇలాంటి దాడులకు ఒడిగట్టినట్లు మండిపడ్డారు. ప్రచారానికి వెళ్లిన మహిళలను సైతం వెంటాడి వెంటాడి దాడి చేశారని, బీసీవైపి పార్టీ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ను వ్యూహాత్మకంగా పక్కా ప్రణాళికతో అంతం చేయడానికి మంత్రి కుట్ర పన్నారని ఆరోపించారు. మంత్రి పెద్దిరెడ్డి, ఆయన తనయుడు మిథున్ రెడ్డి ప్రోద్బలం తోనే వందలకు పైగా వైకాపా రౌడీ మూకలు రామచంద్ర యాదవ్, ఆయన అనుచరులపై రాళ్లు, బ్యాట్లతో విచక్షణ రహితంగా దాడికి దిగారని ఆక్రోషించారు. రామచంద్ర యాదవ్ వ్యక్తిగత వాహనాన్ని, ప్రచార రథాలకు సైతం నిప్పు పెట్టి దగ్ధం చేశారని పేర్కొన్నారు. బాధితులకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు చేష్టలుడికి చూశారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రామచంద్ర యాదవ్ పై దాడికి పాల్పడిన మంత్రి పెద్దిరెడ్డి అనుచరులను అరెస్టు చేసి వారిపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని బీసీవైపి ఉరవకొండ ఎమ్మెల్యే అభ్యర్థి బెస్త పవన్ కుమార్ డిమాండ్ చేశారు.

## నేను గెలిస్తే హిందూపురం రూపురేఖలు మారుస్తా

-హిందూపురం అభివృద్ధి నా లక్ష్యం

- పరిపూర్ణానంద స్వామి




**హిందూపురం మేజర్ న్యూస్:**–నేను గెలిస్తే హిందూపురం రూపురేఖలు మారుస్తానని, హిందూపురం ప్రాంతం అభివృద్ధిదే తమ లక్ష్యంగా భావించి రాజకీయ రంగ ప్రవేశం చేశానని ప్రస్తుతం జరుగుతున్న ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని తనను గెలిపిస్తే హిందూపురంలో సువర్ణ పరిపాలనందిస్తానని హిందూపూర్ అసెంబ్లీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న కాకినాడ శ్రీ పీఠం పీఠాధిపతి పరిపూర్ణానంద స్వామి పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంగళవారం హిందూపురం పట్టణంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి తన ఎన్నికల మేనిఫెస్టో ను విడుదల చేశారు, భారతదేశంలోనే హిందూపురానికి ఎంతో ఘన చరిత్ర ఉందని అయితే అభివృద్ధి మాత్రం ఏం మాత్రం నోచుకోలేద న్నారు, రాజకీయ పార్టీలకు అతీతంగా తాను అసెంబ్లీకి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచానని తన గుర్తు అగ్గిపెట్టిగా ఎన్నికల సంఘం కేటాయించిందన్నారు, తాను గెలుపొందితే ఐదు సంవత్స రాలు స్థానికంగా నివాసం ఉంటూ విద్య ,వైద్య, ఉద్యోగ, ఉపాధి రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తానన్నారు, తాను ఎంచుకున్న సప్తపది అంశాలతో పాటు మరో 9 అంశాలను తన ఎన్నికల మ్యానుఫేట్లో కనపర్చా న్నారు , ఎంతో పవిత్రమైన ఓటును దుర్వినియోగం చేసుకోకుండా అభివృద్ధికి పాటుపడే వ్యక్తిని గెలిపించాలని కోరారు, ప్రస్తుతం అందరికీ ఉపయోగపడే విధంగా ఉండే అగ్గిపెట్టి గుర్తును శుభ పరిణామమని ఆయన భావించారు, తాను గెలుపొందితే కుల మత పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానన్నారు.

## నాయి బ్రాహ్మణుల సంక్షేమం చంద్రన్నతోనే సాధ్యం

**– బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి యం .ఆదినారాయణ**



శింగనమల మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుతోనే నాయి బ్రాహ్మణుల సంక్షేమం సాధ్యమని బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం ఆదినారాయణ పేర్కొన్నారు. మంగళవారం ప్రకటించిన తెలుగుదేశం , బిజెపి ,జనసేన, ఉమ్మడి మేనిఫెస్టోలో దేవాలయాల్లో పనిచేసే నాయి బ్రాహ్మణులకు రూ.25000 గౌరవ వేతనం, హేయిర్ సెలూన్ షాపులకు 200 యూనిట్లు, ఉచిత విద్యుత్తు 5 వేల కోట్లతో ఆదరణ పథకం, ద్వారా వృత్తి పరికరాలకు ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటిం చారన్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే 4000 రూపాయలు పింఛన్ అనేక సంక్షేమ కార్యక్రమాలు గతంలో కూడా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమైందని తెలిపారు. బీసీ కులాల్లో రాజకీయంగా పోటీ చేయలేని కులాలకు కో ఆప్షన్ సభ్యులుగా అవకాశం కల్పించే విధంగా రూపు దిద్దిన మేనిఫెస్టోను విడుదల చేసిన నారా చంద్రబాబు నాయుడు కి ,పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ రోడ్డు షోకు తరలిరండి



శింగనమల మేజర్ న్యూస్ : మండలంలోని తరిమెల గ్రామంలో బుధవారం సాయంత్రం 4 గంటలకు నిర్వహించు రోడ్ షో నిర్వహిస్తున్నట్లు తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బిజెపి జనసేన ఉమ్మడి అభ్యర్థి బండారు శ్రా'వణి శ్రీ ,అనంతపురం పార్లమెంట్ అభ్యర్థి అంబికా లక్ష్మీనారాయణ, శింగనమల నియోజకవర్గం ద్వీసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి , ఆలంనరసానాయుడు హాజరవుతారని, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు క్లస్టర్ ఇన్చార్జిలు యూనిటీ ఇన్చార్జిలు బూత్ కన్వీనర్లు గ్రామ కమిటీ అధ్యక్షులు మాజీ ఎంపీపీలు మాజీ ఎంపీటీసీలు ప్రస్తుత ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, మాజీ గ్రామ సర్పంచులు, మాజీ జడ్పిటిసి సభ్యులు, తెలుగు యువత, బీసీ సెల్ టీఎన్ఎస్ఎఫ్ ,వాణిజ్య విభాగం ,తెలుగు రైతు, ఎస్సీ సెల్ ,ఎస్టీ సెల్ ,తెలుగు మహిళ అనుబంధ, కమిటీ రాష్ట్ర జిల్లా నియోజకవర్గ నాయకులు అలాగే బిజెపి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరు హాజరై విజయవంతం చేయాలని కోరుతున్నారు.

## బోడె రామచంద్ర యాదవ్ పై దాడిని ఖండించిన పుట్టపర్తి యాదవ సంఘం నాయకులు



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : పుంగనూరులో బిసివై పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్పై వైసిపి మూకలు విచక్షణారహితంగా దాడి చేయడం, ప్రచార వాహనాలను తగులబెట్టడాన్ని పుట్టపర్తి యాదవ సంఘం నాయకులు తీవ్రంగా ఖండించారు. మంగళవారం పుంగనూరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జాగీరా? అని ప్రశ్నించారు. పుంగనూరులో వైసిపి శ్రేణుల దాష్టీకాలు నానాటికీ పెరిగిపోతున్నాయరు. నిన్న సదుం మండలంలో బిసివై పార్టీ అధ్యక్షులు బోడే రామచంద్ర యాదవ్ పై వైసిపి మూకలు రాళ్లు, కర్రలతో దాడి చేయడంతోపాటు ప్రచార వాహనాలను తగులబెట్టడం దుర్మార్గమన్నారు. బోడే, రామచంద్రయాదవ్ కు భోజన ఏర్పాట్లు చేశారనే అక్కసుతో బిసివై పార్టీ నాయకులు ఆనందరెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో ఉండగానే ఇంటిపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టడం వైసిపి మూకల అరాచకాలకు పరాకాష్ట ఈ ఘటనలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఎన్నికల కమీషన్ తక్షణమే జోక్యం చేసుకుని పుంగనూరులో జరిగిన ఘటనలపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. పుంగనూరులను సమస్యాత్మక ప్రాంతంగా గుర్తించి, శాంతియుత వాతావరణంలో ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు రాజశేఖర్ యాదవ్, కిరణ్ యాదవ్, ఓబులేష్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, గంగప్ప యాదవ్, రామకృష్ణ యాదవ్, అశ్వత్ యాదవ్, గోవింద్ యాదవ్, శేఖర్ యాదవ్, నారాయణప్ప యాదవ్ పాల్గొన్నారు.

## నా భర్త ఆచూకీ తెలపండి : జిల్లా ఎస్పీని కోరిన మహిళ సువర్ణ

అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : బుక్కరాయసముద్రం మండలంలోని అనంతసాగర్ కాలానికి చెందిన గిరక సువర్ణ అనే మహిళ సోమవారం జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ను కలిసి వినతి పత్రాన్ని అందించింది. తన భర్త గిరక శ్రీనివాసులు ఈనెల 16వ తేదీ నుంచి కనిపించడం లేదని ఆమె జిల్లా ఎస్పీకు ఫిర్యాదు చేసింది. తన భర్త టైలర్ షాపు నిర్వహించుకుంటూ జీవనం సాగిస్తున్నాడని తెలిపారు. ఈనెల 16వ తేదీన మధ్యాహ్నం మూడు గంటలకు తన స్కూటీలో వెళ్లగా ఆ రోజు నుంచి ఈరోజు వరకు ఇంటికి రాలేదని తెలిపింది. 17వ తేదీన ఫోన్ చేసి తాను తిరుపతిలో ఉన్నానని చెప్పినట్లు తెలిపింది. ఆనాటి నుంచి నేటి వరకు ఎలాంటి సమాచారం అందలేదని వాపోయింది. తమ కుటుంబానికి ప్రసన్నాయపల్లి లేట్ శివప్రసాద్ రెడ్డి కుటుంబంతో ప్రాణహాని ఉందని తెలిపారు. తమ 4.95 ఎకరాల భూమిని దొంగ డాక్యుమెంట్లతో రెవెన్యూ అధికారుల సహాయంతో రికార్డులను తారుమారు చేసినట్లు తెలిపారు. ఈ అంశానికి సంబంధించి గత 15 ఏళ్ల నుంచి తమ కుటుంబానికి వైర్యం కొనసాగుతోందని తెలిపారు. అయితే ఈ అంశానికి సంబంధించి శివప్రసాద్ రెడ్డి భార్య కొడుకు ద్వారా మహానంద రెడ్డి తమను వేధింపులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. ఈ అంశం కోర్టులో నడుస్తున్న నేపథ్యంలో తన భర్తను ఏదైనా చేస్తారేమోనని భయంగా ఉందని ఆమె వాపోయింది. తన భర్త ఆచూకీని కనుగొనాలని కోరింది.

# పుట్టపర్తిలో తెదేపా జెండాను ఎగురవేద్దాం

**– పల్లె సింధూర రెడ్డినీ ఎమ్మెల్యేగా అసెంబ్లీకి పంపిద్దాం. టీడీపీ యువ నేత – పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి**

నల్లమాడ, మేజర్ న్యూస్ : పుట్టపర్తి నియోజ కవర్గంలో అన్ని చెరువులకు హంద్రీనీవా నీళ్లు తీసుకొచ్చి రైతాం గాన్ని ఆదుకోవాలన్నదే టీడీపీ ధ్యేయమని టీడీపీ యువ నేత పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి రెడ్డి అన్నారు. నియోజకవర్గ టీడీపీ ఉమ్మడి కూటమి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి గెలుపుకు మద్ద తుగా నల్ల మాడ మండలం చారుపల్లి పంచాయతీ లో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహిం చారు. ప్రజలు ఆయనకు పూలవర్షం కురిపిస్తు బాణా సంచా పేల్చి తమ అభిమా నాన్ని చాటుకున్నారు. డప్పు వాయిద్యాలు మద్య యువకులు, మహిళలు నృత్యాలు చేస్తూ కేరింతలు కొట్టారు. ఎక్కడ చూసినా టీడీపీకి ప్రజల నుంచి అనూ హ్య స్పందన లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి, మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే పుట్టపర్తి నియోజకవ ర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరు ద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించి వలసలను ఆపడమే ప్రధాన దయమన్నారు. ఈ ఎన్నికల్లో రాష్ట్రంలో టిడిపి,జనసేన ,బిజెపి ఉమ్మడి కూటమి అధికారంలోకి రావడం ఖాయమన్నారు. సైకిల్ గుర్తుకు ఓటు వేసి పల్లె సింధూర రెడ్డిని పుట్ట పర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థిగా అత్యధిక మెజార్టీతో గెలిపిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు కన్వీనర్లు కార్యకర్తలు అభిమానులు, యువకులు, మహి ళలు, జనసేన , బిజెపి, తేదేపా కుటుంబ సభ్యులు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



### వైసిపి ఎంపీటీసీ మిట్టపల్లి భాస్కర్ రెడ్డి టిడిపి లోకి చేరిక

నల్లమాడ మండలం చారుపల్లి పంచా యతీలోని బడవాం డ్లపల్లి గ్రామం వైసీపీకి చెందిన వైసీపీ ఎంపీటీసీ, భాస్కర్ రెడ్డి, బి. చంద్రశేఖర్ రెడ్డి, పి.రంగారెడ్డి, కే రామచంద్రారెడ్డి,టీ. నాగేంద్ర రెడ్డి, డి చంద్రుడు, కే హను మంతు రెడ్డి, టి నరసింహారెడ్డి, మస్తాన్, మీసాలపల్లి రాజు, ముక్తాపురం నాగరాజు, మీసాలపల్లి మచ్చ వెంకటరమణ, లు టిడిపి పథకాలకు ఆకర్షితులై పల్లె వెంక టకృష్ణ కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారికి పల్లె వెంకటకృష్ణ కిషోర్ రెడ్డి కండువా కప్పి సాధారణంగా ఆహ్వా నించారు. సందర్భంగా పల్ల వెంకట కృష్ణ కిషోర్ మాట్లాడుతూ రాబోయేది తెలుగు దేశం ప్రభుత్వమునని ప్రజలందరికీ త్వరలో శాంతియుత సుపరి పాలన అందం ఉందని తెలియజేశారు

## గాలిమారెమ్మ టెంపుల్ చెక్ పోస్టు వద్ద వాహనాల తనిఖీలలో పాల్గొన్న సెబ్ అదనపు ఎస్పీ

**– ప్రతీ వాహనాన్ని లోతుగా చెక్ చేయాలని సూచనలు**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : కర్నాటక సరిహద్దుల్లో నిర్వహిస్తున్న గాలిమారెమ్మ టెంపుల్ ఇంటిగ్రేటెడ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్టును సెబ్ అదనపు ఎస్పీ జి.రామకృష్ణ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెహికల్ మూవ్మెంట్ రిజిష్టర్ ను పరిశీలించారు. కర్నాటకకు వెళ్లొచ్చే వాహనాలను లోతుగా చెక్ చేయాల న్నారు. కర్నాటక లిక్కర్, డబ్బు, చీరలు, తదితరాలు అక్రమంగా తరలించ కుండా నిరంతర తనిఖీలు చేయాలి... సీజర్స్ పెంచాలన్నారు. చెక్ పోస్టుల గుండా వెళ్లొచ్చే రహదారులకు ప్రత్యామ్నాయంగా ఉన్న అడ్డదారులు, కాలినడక మార్గాలపై రూట్ వాచ్ పెట్టి అక్రమ రవాణాలకు అడ్డుకట్ట వేయాలన్నారు. ఈ చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీలలో పాల్గొని ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా చెక్ చేయించారు.

## బోరు మోటార్‌కు మరమ్మతులు చేయించిన సర్పంచ్..

నల్లమాడ మేజర్ న్యూస్ :నల్లమాడ మేజర్ పంచాయతీలోని కుటాలపల్లి అంగ న్వాడి కేంద్రం సమీపాన ఉన్న బోర్ మోటార్ కాలిపో యింది. విషయాన్ని గ్రామస్తులు సర్పంచ్ రమావత్ భారతి చాంప్లా నాయక్ దృష్టికి మంగళవారం ఉదయం తీసుకు రావడం జరిగింది. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం తో వెంటనే బోరు మోటార్కు మరమ్మత్తులు చేయించి తిరిగి బోరును 6 సాయంత్రం గంటల్లోపే అమర్చడం జరిగింది. సర్పంచ్ స్పందించిన తీరుతో గ్రామ ప్రజలు నీటి కోసం ఇబ్బందులు తప్పాయి. దీనితో గ్రామస్తులు సర్పంచ్ కు ధన్యవాదాలు తెలియజేశారు.



## టీడీపీ ప్రచారం



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలో శింగనమల నియోజ కవర్గ (టీడీపీ–జనసేన–బిజెపి) ఉమ్మడి ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ,ఉమ్మడి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మినా రాయణ ఎన్నికల ప్రచార కార్యక్రమంకు మద్దతుగా మద్దతుగా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి , జిల్లా అధికార ప్రతినిధి పర్వాతనేని శ్రీధర్ బాబు , మండల కన్వీనర్ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటికి తిరుగుతూ ఈ ఐదు సంవత్సరాల వైసిపి ప్రభుత్వం ఆరాచకాలను తెలియజేసారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ తెలుగుదేశం పార్టీ సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు.ర్యాలీ నిర్వహించి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ సైకిల్ గుర్తుకు ఓటు వేసి వేయించి అఖండ మెజార్టీతో బండారు శ్రావణి శ్రీ ని, ఉమ్మడి ఎంపీ అభ్యర్థి అంబికా లక్ష్మి నారాయణ ని గెలిపించాలని చంద్రబాబు నాయుడుని ముఖ్యమంత్రిగా చేసుకుంటేనే రాష్ట్రం అభివృద్ధి సాధ్యమని తెలియజేశారు.. ఈ కార్యక్రమం లో లక్ష్మి నారాయణ, పొడరాళ్ల రవీంద్ర, ఎస్ నారాయణస్వామి, కేశన్న, మాజీఎంపీటీసీ నారాయణ స్వామి, ఓబుళపతి,భూసి, హరి, రామకృష్ణ, బాబాయ్య, చిత్తంబారి, నరసింహులు, మల్లేసు,రంగమ్మ, బాబా ఫక్రుద్దీన్, మండలం లోని సీనియర్ నాయకులు ,సర్పంచ్ లు, మాజీ సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, మాజీ ఎంపీటీసీ లు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జ్ లు, గ్రామ కమిటి అధ్యక్షులు,తెలుగుదేశం పార్టీ జనసేన పార్టీ,బిజెపి పార్టీ నాయకులు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు డీఎస్పీలు, సిఐలు, ఎస్ఐలు , సిబ్బంది...కేంద్ర సాయుధ బలగాలు, స్పెషల్ పార్టీ పోలీసులతో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు. అక్రమాలకు తావులేకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికల నిర్వహించాలని జిల్లా పోలీసులు సంకల్పించారు. ఓటర్లను ప్రభావితం చేయకుండా డబ్బులు, ఇతర గిఫ్ట్ ఆర్టికల్స్, లిక్కర్ అక్రమ రవాణా జరగకుండా తనిఖీలలో చర్యలు తీసుకున్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున 50 వేల కంటే ఎక్కువ డబ్బులు వెంట తీసుకుని వెళ్లకూడదని సూచిస్తున్నారు. ఎవరైనా అత్యవసరంగా డబ్బులు తీసుకొని వెళితే సంబంధిత ఆధారాలు తప్పకుండా వెంబడి ఉంచుకోవాలని తెలియజేస్తున్నారు.



## ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా.. వైసీపీ సేవలో వాలంటీర్లు



ధర్మవరం మేజర్ న్యూస్ : ఎన్నికల కమిషన్ వాలంటీర్లకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిన వారు మాత్రం తమ పని తాను చేస్తూ పోతూనే ఉన్నారు. జగన్ బొమ్మతో కూడిన పుస్తకాలు పట్టుకొని 25 వ వార్డు కౌన్సిలర్ తో కలిసి బ్రోచర్లు అందుకుంటున్నారు. వార్డుకు చెందిన వాలంటీర్లు ఎస్ వైష్ణవి, బి అనిత,బి మహేశ్వరి, గౌసియా, దాదా కలందర్, అక్కులమ్మ, గాయత్రి, మాధవి, రమణ, ఎన్నికలకు విరుద్ధంగా పనిచేస్తున్నారని వీరుపై ఎన్నికల రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేస్తున్నట్లు టిడిపి నాయకుల పేర్కొన్నారు.

## ప్రజలు మోసపోవడానికి సిద్ధంగా లేరు : జడ్పిటిసి



బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :బిజెపి, తెలుగుదేశం, జనసేన ఉమ్మడిగా విడుదల చేసిన మేనిఫెస్టోతో ప్రజలను మరొకసారి మోసం చేయడానికి చంద్రబాబు పవన్ కళ్యాణ్ సిద్ధమయ్యారు. వీరు ఇచ్చిన హామీలను ఏ విధంగా నెరవేర్చగలము అనే ఆలోచన కూడా లేకుండా ప్రజలు మనం ఏం చెప్పినా నమ్ముతారులే ఎలాగైనా ప్రజలను మోసం చేసి గద్దెనెక్కాలి అనే అనాగరికమైన ఆలోచనలతో ఈ మేనిఫెస్టోని రూపొందించినట్లు ఉన్నది. జగనన్న ఇస్తున్న ఈ సంక్షేమ పథకాల వలన ప్రజలకు మంచి జరుగుతా ఉంటే, ఆంధ్రప్రదేశ్ శ్రీలంకగా మారుతుంది అని గగ్గోలు పెడుతున్న చంద్రబాబు పవన్ కళ్యాణ్ మరి వారి మేనిఫెస్టో వలన ఆంధ్రప్రదేశ్ ఎలాగ మారుతుందో వారి విజ్ఞతకే వదిలేస్తున్నాం. ప్రజలందరూ గమనించాలి చంద్రబాబు పవన్ కళ్యాణ్ కలిసి ప్రజలను మోసం చేయడానికి నెరవేర్చలేని హామీలను ఇస్తున్నారు. మీరు ఎన్ని కుతంత్రాలు పన్నిన ఎంత మందితో కలిసి వచ్చిన జగనన్న మీద రాష్ట్ర ప్రజలందరూ కూడా అమితమైన సంతృప్తితో ప్రగాఢమైన విశ్వాసంతో ఉన్నారు. రాష్ట్ర ప్రయోజనాలు రాష్ట్ర భవిష్యత్తు కోసం జగనన్నను మరొక్కసారి గెలిపించడానికి ప్రజలందరూ కూడా సిద్ధంగా ఉన్నారు.

## ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్‌కు రసీదులు ఇవ్వాలి

**- ఏపీఎస్ఈఏ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ప్రస్తుతం జరుగుతున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉద్యోగుల పోస్టల్ బ్యాలెట్ విషయం లో నెలకొన్న సమస్యలు తీర్చాలని జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ వినోద్ కుమార్ ని మంగళ వారం కలిసి వినతిపత్రం ఇవ్వ డం జరిగిందని ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపల్లి విజయ్ భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల లో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు ఫారం -12 సంబంధిత ఎన్నికల అధికారులకు అందచేసినా కూడా రసీదు ఇవ్వకపోవడం వల్ల వారు పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటును వేసే సందర్భంలో ఏవైనా సమస్యలు వస్తే ఎవరికి చెప్పుకోవాలో తెలియని ఆందోళన పరిస్థితి లో ఉన్నారని అన్నారు. ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు తమకు జరిగిన శిక్షణ తరగతులలో సంబంధిత ఎన్నికల అధికారులకు ఫారం -12 అందచేశారని, ప్రస్తుతం ఇతర పోలింగ్ అధికారులు మే 1 వ తారీకు వరకు ఫారం -12 ను తాము విధులు నిర్వహించే నియోజక వర్గాలల్లో లేక తాము స్థానికంగా ఉండే నియోజక వర్గాలలో అందచేస్తున్నారు. వీళ్లందరికీ కూడా రసీదు ఇవ్వకపోవడం వల్ల తాము ఓటు వేసే అవకాశం కోల్పోతాము అనే ఆందోళనలో ఉన్నారని అన్నారు. ఈ సమస్య పట్ల జిల్లా ఎన్నికల అధికారి స్పందిస్తూ పోస్టల్ బ్యాలెట్ విషయం ఏ ఉద్యోగి కూడా ఆందోళన పడవద్దని, ఏ జిల్లా లో లేని విధంగా దరఖాస్తు చేసుకున్న ప్రతి ఉద్యోగి కి ఫోన్ కాల్, మెసేజ్ ద్వారా సమాచారం అందచేస్తామని హామీ ఇచ్చారని అన్నారు. సమస్య తెలిపిన వెంటనే జిల్లా ఎన్నికల అధికారి గ స్పందించిన తీరు చాలా అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు జిల్లా నాయకులు నాగరాజు, వెంకటేష్, జోషి, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో మిగులు సీట్లకు కౌన్సిలింగ్ పూర్తి

**- ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి ఏ మురళీకృష్ణ**

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురం, సత్యసాయి జిల్లాల పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 2024బి25 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో బాలికల మిగులు సీట్ల భర్తీకి కౌన్సిలింగ్ పూర్తయినట్లు ఉమ్మడి జిల్లా సమన్వయ అధికారి మురళీకృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రాగ్ సెట్ 2024- ప్రవేశ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మార్కులు ఆధారంగా బాలికల పాఠశాలలో ఖాళీగా ఉన్న 121 సీట్లకు ఏప్రిల్ 29న కురుగుంట బాలికల గురుకుల పాఠశాలలో 1:3 నిష్పత్తిలో కౌన్సిలింగ్ ద్వారా భర్తీ చేశామని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో ఓసి ,ఎస్టీ, బీసీ కేటగిరిలో సీట్లన్నీ భర్తీ కాగా, ఎస్సీ కేటగిరిలో అమరాపురం -01 ఖా ళీ ఉందని తెలిపారు. ఆ సీటు కూడా తదుపరి కౌన్సిలింగ్లో మెరిట్ ఆధారంగా సీటు కేటాయిస్తామని ఆయన తెలిపారు. కౌన్సిలింగ్ కు సజావుగా సహకరించిన కురుగుంట గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

## క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద బందోబస్తు సిద్ధం చేసుకోండి

**- జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ - కూడేరు మండలంలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** క్రిటికల్ పోలింగ్ స్టేషన్ల వద్ద అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా బందోబస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశించారు. మంగళ వారం ఆయన కూడేరు మండలంలోని కరుట్లపల్లి, చోళసముద్రం, జల్లిపల్లి, కూడేరులలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. పోలింగ్ కేంద్రాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. తగు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ఆయా గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ గురించి ఆరా తీశారు. ఆయా గ్రామాలలో గత ఎన్నికల సందర్భంగా తలెత్తిన ఘటనలను సమీక్షించారు. ఎన్నికలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గత ఎన్నికలలో జరిగిన ఘటనలను దృష్టిలో ఉంచుకుని ఈసారి తగు ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాలను తరుచూ సందర్శించి ప్రజలకు భరోసా కలిగేలా కృషి చేయాలన్నారు. రౌడీషీటర్లు, ట్రబుల్ మాంగర్స్ పై ప్రత్యేక నిఘా వేయాలన్నారు. ఎన్నికల వేళ అల్లర్లు, గొడవలకు దూరంగా ఉండాలని సూచించాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు కూడేరు యు.పి.ఎస్ సి.ఐ శివరాముడు వెంట వెళ్లారు.

## మైనార్టీలకు అండగా టిడిపి..

**- ఎన్నికల్లో గెలవబోతున్నది ఎన్డీఏ కూటమినే - ముస్లిం సమాజానికి చెడ్డ చేయాలనే ఆలోచన లేదు..**

**- కార్పెంటర్స్ ఆత్మీయ సమావేశంలో కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకటప్రసాద్**




కదిరి, మేజర్ న్యూస్ : మైనార్టీలకు అండగా నిలబడేది టిడిపి పార్టీనేని.. నాయ కుడు పని చేస్తే జీవి తకాలం గుండెల్లో పెట్టుకో వాలి. 30 సంవత్సరాల పాటు వాళ్ళ అవసరాలు దృష్టిలో పెట్టుకొని పని చేయాలని కదిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. మంగళవారం కదిరి పట్టణంలోని ఎస్ వి వి ఫంక్షన్ హాల్ లో కదిరి డివిజన్ భారత్ కార్పెం టర్స్ ఆత్మీయ సమా వేశంలో ఆయన పాల్గొన్నారు. మాట్లా డుతూ ప్రజా సమ స్యలు పరిష్కరించే బాధ్యత తనదేనని, ప్రజలు నమ్మి ఓట్లు వేస్తే 30 సం వత్సరాల పాటు మళ్ళీ వారి అవ సరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయా లన్నారు. మతం, కులా న్ని అడ్డం పెట్టుకొని ఓట్లు అడగలేదని నియోజకవర్గ ప్రజలను ఓటర్లుగా చూడలేదని మా వాళ్లు నా కుటుంబ సభ్యులుగా చూసు కున్నానన్నారు. నియో జవర్గానికి ఏం చేయా లో స్వయంగా చంద్ర బాబుతోనే చెప్పిం చానని కళ్ళు, చెవులు ఉండి చూడలేని విన లేని దద్దమ్మలని అధికార పార్టీ నాయకు లను ఉద్దేశించి విమర్శలు గుప్పిం చారు. కార్మికులు, చేతివృత్తులు ఎవరైతే ఉన్నారో వేదికను ఏర్పాటు చేసి పని కల్పిస్తామన్నారు. నియోజక వర్గాన్ని పైలెట్ ప్రాజెక్టు కింద తీసుకువచ్చి అమలు చేస్తామన్నారు. ఎన్నికల్లో గెలవబో తున్నది ఎన్డీఏ కూట మినేని రాష్ట్రంలో, కేంద్రంలో ప్రభుత్వా లను ఏర్పాటు చేస్తు న్నది టిడిపి, బిజెపి పార్టీలేనని స్పష్టం చేశారు. రాష్ట్ర భవి ష్యత్తు కోసం ఎన్డీఏ లోకి వెళ్ళామని రాష్ట్రానికి మంచి చేయాలన్న సంక ల్పంతో చంద్రబాబు నాయుడు ఎన్డీఏతో జతకట్టారన్నారు. ముస్లిం సమాజానికి చెడ్డ చేయాలనే ఆలోచన లేదని వారి హక్కుల కోసం పోరాడి పార్టీ టిడిపి నేని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కులం , మతం పేరు చెప్పి ఓట్లు అడిగితే గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు. బాధ్యతగా ఆలోచన చేయండి ఎన్నికల్లో తనకు ఓటు వేయా లని విజ్ఞప్తి చేశారు. వందకు వంద శాతం నియోజకవర్గంలో ఇంటి పట్టాలు లేని వారందరికీ ఇంటి పట్టాలతో పాటు గృహాలు అందించే విధంగా కృషి చేస్తా న్నారు. మీరు ఆలో చన చేసుకొని ఓట్లు వేయండి మీకోసం పనిచేస్తున్న ఆదరిం చాలని జీవితాంతం రుణపడి ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి బీజే పార్థసారథి, మాజీ ఎమ్మెల్యే ఎంఎస్ పార్థసారథి , టిడిపి రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి పవన్ కుమార్ రెడ్డి, బిజెపి జిల్లా అధ్య క్షుడు శేఖర్, కౌన్సిలర్ ఆల్లా ముస్తఫా, కటిక ఖాదర భాష, కే. ఎస్. , కార్పెం టర్ అసోసి యేషన్ అధ్యక్షుడు హిదాయత్, ముస్లిం మైనార్టీ సోదరులు, కార్పెంటర్లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పదవి విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం



కదిరి, మేజర్ న్యూస్ : డిపోలో ఉద్యోగులుగా పని చేస్తూపదవీ విరమణ పొందిన డ్రైవర్ కేవీ రమణ, ఎం. ఏ నారాయణ లను ఏపీఎస్ పి టి డి జై భీమ్అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగ ళవారం ఘనంగా సన్మానించారు. కదిరిజై భీమ్ అసోసియేషన్ కార్యాలయంలోఈ సన్మాన కార్యక్రమాన్ని స్థానిక జై భీమ్ అసోసియేషన్ కమిటీ నాయకులు నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్య క్రమంలో జై భీమ్ అసోసియేషన్ డిపో నాయకులు మాట్లా డుతూ కదిరి డిపోలో డ్రైవర్లుగా పదవి బాధ్యతలు చేపట్టిడిపో అభివృద్ధికి పాటుప డుతూ ఏ చిన్న పొర పాటుకు తావు లేకుండా విధులు నిర్వహించారని,వయోరీత్యాకె.వి రమణ, ఎం ఏ నారాయణ లుప దవి విరమణ పొందు తున్నారన్నారు. వారి సేవలను ఈ సంద ర్భంగా నాయకులు కొనియాడారు.వారి శేష జీవితాన్ని ఆనం దంగా గడపాలని వారి సందర్భంగా ఆకాంక్షించారు.